# 5

# క్రీస్తు, మన ప్రధాన యాజకుడు (భాగము 2)

## (5:1-14)

### ప్రధాన యాజకుడుగా అహరోనుపై క్రీస్తుకుగల ఔన్నత్యము (4:14–5:10)
### (కొనసాగింపు)

### ప్రధాన యాజకుని పాత్ర (5:1–4)

**[1]ప్రతి ప్రధానయాజకుడును మనుష్యులలోనుండి యేర్పరచబడినవాడై, పాపములకొరకు అర్పణలను బలులను అర్పించుటకు దేవుని విషయమైనకార్యములు జరిగించుటకై మనుష్యులనిమిత్తము నియమింపబడును. [2]తానుకూడ బలహీనతచేత ఆవరింపబడియున్నందున అతడు ఏమియు తెలియనివారియెడలను త్రోవతప్పిన వారియెడలను తాలిమిచూపగలవాడై యున్నాడు. [3]ఆ హేతువుచేత ప్రజల కొరకేలాగో అలాగే తనకొరకును పాపములనిమిత్తము అర్పణము చేయవలసినవాడై యున్నాడు. [4]మరియు అహరోను పిలువబడినట్టుగా దేవునిచేత పిలువబడినవాడై యీ ఘనతపొందును.**

ఈనాడు, ప్రాచీన యూదా మతములో ప్రధాన యాజకత్వమునకు అనుబంధం చేయబడిన పూర్తి బలము, మహిమ, శోభ, గాంభీర్యము, మరియు ఘనత ఊహించబడం కష్టంగా ఉన్నది. Josephus అంచానాల మేరకు, ప్రధాన యాజకుని హోదా గౌరవప్రదమైన సకల పదవుల్లో అత్యున్నతమైనదై యుండింది.[1] James Burton Coffman చేత చేయబడిన ఈ క్రింది వర్ణన మనకు సహాయకరంగా ఉంటుంది:

> నిస్సందేహముగా, యూదు ప్రదాన యాజకుని ఇహలోక సంబంధమైన గంభీర్యము క్రైస్తవులలో, ప్రత్యేకించి యూదు నేపథ్యంగలవారిలో, దుర్బుద్ధిని కలుగజేయునట్టి ప్రభావమునకు సంబంధించిన ఒక కారణాంశమై యుండింది. ఆయన ధరించుచుండిన సంపన్నమైన వదులైన నిలువుటంగీలు, మితిమీరిన వ్యయంతో కూడిన విశేష అలంకారముగల వక్ష: కవచం, ప్రాయశ్చిత్త దినాన అతి పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశించుటకుగల అసమానమైన ప్రత్యేకార్హత, యూదుల మహా సభయైన సన్హెడ్రిన్ సభకు న్యాయాధిపతి మరియు అధ్యక్షుడుగా నుండు హోదా, యూదు దేశానికి అధికారపూర్వక ప్రతినిధిగా ఆయనకుండిన నాటకీయమైన ప్రభావము, ముఖ్యంగా వారికి ఒక రాజు లేకుండిన రోజుల్లో, అహరోను కుమారుల నుంచి నిర్గమము వరకు కొనసాగిన అధికార హోదా యొక్క సాంప్రదాయికమైన వంశానుగతము, మరియు ఆ అధికార హోదాకు ఇవ్వబడిన అసూయపూరితమైన మర్యాద, రోమీయుల విజేతలతో సహా ఇవ్వబడిన మర్యాద – ఇవన్నీ మరియు ఇతరమైన అనేక విషయాలు కలిసి యూదు ప్రధాన యాజకుని స్థాయిని ప్రజల దృష్టిలో ప్రత్యేకమైనదిగా ఉండిన వైభవోపేతమైన స్థానమునకు పెంచేసాయి.[2]

యూదు ప్రజలు సర్వసాధారణంగా హేరోదు రాజును ఏవగించుకొనినప్పటికిని, సొలొమోను దినముల నుంచి తిరుగులేని అందచందాలతో దేవాలయమును పునఃనిర్మించుటకు ఆయన చేపట్టిన పనిని వారు ద్వేషపూరితంగా పొగడుచుండిరి. ప్రధాన యాజకునికి అరోపింపబడిన గౌరవము దేవాలయము యొక్క కీర్తితో ముడిపడినదై యుండింది.

దేవాలయమును వారు పొగడినట్లే, యేసు కూడ పొగడవలెనని యేసు అపొస్తలులు ఆశించారు (మత్తయి 24:1, 2). ప్రధాన యాజుకుని గూర్చి అపొస్తలుల దృక్పథంలో వచ్చిన మార్పు, వారు యేసుతో కూడ ఉండినందువలన మాత్రమే కాదు, కాని పరిశుద్ధాత్మ వారికి ప్రసాదించిన శక్తి ద్వారా కూడా కలుగజేయబడింది. పరిశుద్ధాత్మ అనుగ్రహించిన శక్తిని పొందిన మీదట, గలిలయకు చెందిన ఈ పన్నెండు మంది, వారి విశ్వాసమును – సిలువతో కూడ ధర్మశాస్త్రము గతించిపోయిందనే సత్యమును ఆలింగనము చేసుకున్న విశ్వాసమును, ప్రతిరంక్షించుకోడానికి ప్రధాన యాజకుడు మరియు అతని న్యాయస్థానము యెదుట నిలువబడుటకు సహితం, త్వరలోనే చాలినంత సాహసవంతులుగా ఎదిగారు (అపొస్తలుల కార్యములు 1:6–8; 2:1–4; 4:13). మోషేకు సంబంధించిన విధానముల గూర్చి వారిలో ఇప్పుడు ఒక నూతన దృష్టికోణం ఏర్పడింది.

ప్రధాన యాజకుడు ఏ పాత్రను వహించాడు? “గొప్ప ప్రధాన యాజకుడు” యేసునకు సంబంధించిన పాత్ర గూర్చి మనమిప్పుడు చూద్దాము.

**వచనము 1. ప్రతి ప్రధానయాజకుడును మనుష్యులలోనుండి యేర్పరచబడినవాడై, పాపములకొరకు అర్పణలను బలులను అర్పించుటకు దేవుని విషయమైనకార్యములు జరిగించుటకై మనుష్యులనిమిత్తము నియమింపబడుననే** మాటలతో ఈ అధ్యాయం మొదలవుతుంది. యాజకుని అవసరత మానవుడు దేవుని నుంచి వేరుచేయబడుటను ధ్వనించుచున్నది. మనము దేవుని యొద్దకు చేరడానికి సమస్యను ఎదుర్కొనుచున్నాము: పాపమే, ఆ సమస్య. ఇది మానవులమైన మనలను దేవుని నుంచి వేరుచేస్తుంది (యెషయా 59:1, 2) ఒక విధంగా, క్రైస్తవులందరు దేవుని యాజకులై యున్నారు (1 పేతురు 2:5, 9) మరొక కోణంలో చూస్తే, దేవుని ఆరాధించుటకును, తద్వారా ఆయన కృపాకనికములను పొందుటకును మనము చేసే ప్రయాసమునుబట్టి, తండ్రి యొద్దకు చేరడానికి అవసరమైన *సంపూర్తి అందుబాటు* కోసం మనకు ప్రధాన యాజకుడు అవసరమై యున్నాడు. గనుక దేవుని ఎరిగిన, ఆయనతో సన్నిహిత సంబంధంగల, మరియు మన బలహీనతలను అర్థం చేసుకొనగల విజ్ఞాపనకర్త మనకు అవసరమై యున్నాడు. మన ప్రధాన యాజకుడు మరియు మధ్యవర్తియునైన, యేసు క్రీస్తు లేకుండా, దేవునితో మనము ప్రత్యక్ష సంబంధం కలిగియుండజాలము.

ప్రధాన యాజకుడు **పాపముల కొరకు అర్పనలను బలులను అర్పింపవలసినవాడై యుండెను**. ప్రధాన యాజకుడు మరియు ఆయన చేసే పనుల గూర్చి 5:1–4లో గల ప్రకటనలు వర్తమాన కాలములో ఉన్నాయి. ఆయన దేవాలయములో చేయుచుండిన పరిచర్య కార్యములు యింకను అందుబాటులో ఉండినవి. ఏది ఏమైనా, ఆనాటి ఆరాధనా విధానం యిక మీదట అవసరం లేకుండా పోయింది, ఎందుకనగా సంబంధిత బల్యర్పణలన్నియును యేసులో నెరవేరినవి. కాబట్టి, వాటిని శాశ్వతంగా తొలగించాల్సిన అవసరం ఏర్పడింది.

యూదు విశ్వాసులు వారి ప్రధాన యాజకునికి ముడిపెట్టిన గౌరవము, ఈ ప్రధాన యాజకుని పాత్రను క్రీస్తు ప్రతిస్థాపనం చేసిన పద్ధతిని క్రైస్తవులు అర్థంచేసుకోవాలనే విషయాన్ని ఇంచుమించుగా అవశ్యకం చేసింది. ధర్మశాస్త్రము సమకూర్చిన దానిని అత్యధికంగా అధిగమించిన పరలోక సంబంధమైన ప్రదాన యాజకత్వమును సమకూర్చుట ద్వారా యేసు సాధారణమైన, మానవ ప్రధాన యాజకత్వమును రద్దుచేసాడని వారు తెలుసుకోవలసి వచ్చింది.

**వచనము 2.** ఇహలోక ప్రధాన యాజకుడు మనుష్యులలో నుంచి యేర్పరచుకొనబడవలసి వచ్చింది. పాప ప్రాయశ్చిత్తార్థ బలులను అర్పించువాడుగా, ఆయన **ఏమియు తెలియనివారి** యెడలను త్రోవతప్పిన వారి యెడలను తాలిమిచూపగలవాడై యుండాల్సి వచ్చింది (5:3పై గల చర్చను చూడుము). యాజకులు అహరోను కుటుంబము నుంచి వచ్చారు (నిర్గమ 29:9); ప్రధాన యాజకుడు ఏర్పరచుకొనబడి, పిలువబడి, దేవుని చేత నియమింపబడవలసి యుండింది.

సహానుభూతిగల మానవ స్వభావం మరియు దైవికమైన నియాకము, ప్రధాన యాజకునికి ఉండవలసిన రెండు అత్యంత ప్రాథమికమైన గుణగణాలై యుండినవి. యాజకత్వమునకు అవసరమై యుండిన ఈ రెండు యోగ్యతల విషయంలో యేసు యోగ్యుడై యుండెనని హెబ్రీ పత్రిక చూపించుచున్నది. మనము బాధపడునప్పుడు, ఆయన కూడ బాధపడుతాడు (4:15). ఆయన యాజకులందరిలోకెల్లా అత్యంత జాలిగల యాజకుడై యున్నాడు. ఆయన మనలను అర్థం చేసుకోగలడు, ఎందుకనగా ఆయన పాపములేనివాడై యుండినప్పటికిని, "అశుభకరమైన ఆకర్షణలు మరియు కుటిలమైన సలహాల" చేత ఆయన ఎడతెరిపిలేకుండా ఎదుర్కొనబడ్డాడు.[3]

5:1-10ని ఉదారమైన సందర్భంలో చూచినప్పుడు, యేసు యొక్క ప్రధాన యాజకత్వము మరియు ఈ స్థానము రుజువుచేయబడిన ప్రధాన ఘట్టాల గూర్చిన వాస్తవమును హెబ్రీ పత్రిక విడమరచి చెప్పుతుంది: గెత్సెమనే తోటలో ఆయన చేసిన ప్రార్థన సిలువ మీద ఆయన మరణించడం ద్వారా దాని శిఖరాగ్రస్థాయికి చేరుతున్నది. హెబ్రీయులకు 7:1-10:18, ఆయన యాజకత్వ పని యొక్క స్వభావమునకు సంబంధించిన ప్రతిపాదనను పద్ధతి ప్రకారంగా వివరించుచున్నది. యేసు, మన ప్రధాన యాజకుడై యున్నాడని హెబ్రీ పత్రిక గాక, క్రొత్త నిబంధనలోని ఇతరమైన ఏ పుస్తకమైనను ఇంత సుస్పష్టంగా తెలియజెప్పడం లేదు.

యేసు, దేవుని చేత యేర్పరచబడిన ప్రధాన యాజకుడును, మానవాళి మేలు నిమిత్తమై అభిషేకింపబడినవాడునై యున్నాడు. స్పష్టంగా, దేవుని పని చేయడానికి ఆయన దేవుని చేత ఏర్పరచుకొనబడ్డాడు, గనుక ఆయన ఇహమందున్నప్పుడు తనకప్పగింపబడిన పనిని సంపూర్తిగా నెరవేర్చాడు (యోహాను 17:4). ఆయన దేవుని చేత ఎన్నుకొనబడినవాడును, దేవుని చేత నియమింపబడినవాడునై యుండెను. యూదు పద్ధతి ప్రధాన యాజకత్వము లేకుండా పనులను కొనసాగించలేకపోయింది, ఏలయనగా అది ఆ నిబంధనలోని ఆవశ్యకమైన భాగమై యుండెను. అది అత్యంత ప్రధాన్యమైనదై యుండెను ఎందుకనగా ఈ పదవిలో ఉన్న మనుష్యుడు క్రీస్తుకు నమూనాయై యుండెను; అతడు చేసిన పనులు క్రైస్తవ యుగమునకు మందుచాయయై యుండినవి.

**వచనము 3.** అప్పుడు, ప్రధాన యాజకులు, **ప్రజల కొరకేలాగో అలాగే తమ కొరకును పాపముల నిమిత్తము అర్పణము చేయవలసినవారై యుండిరి**. హెబ్రీ పత్రికలోని ప్రధానాంశములలో బల్యర్పణములు చేయుట ఒకటై యున్నది (5:1 చూడుము). *prospherō* ("బల్యర్పనము చేయు") అనే పదం, హెబ్రీ పత్రికలో ఇరువది పర్యాయములు అగుపిస్తుంది.[4] క్రీస్తు చేసిన బలియాగము గూర్చి పౌలు విశదంగా వివరించుచున్నప్పటికిని, సంబంధిత క్రియా పద రూపం ఆయన రచనలలో ఎక్కడను అగుపించదు. హెబ్రీ పత్రికలోని మనోగతము, మూడు సందర్భములలో క్రీస్తు చేసిన కార్యమునకు అన్వయింపబడుచున్నప్పటికిని (9:14, 25, 28), అది ఎక్కువగా యాజకులు మరియు ప్రధాన యాజకుడు చేయు పనులకు అవ్వయింపబడుట, ఈ భేదమునకుగల హేతువై యుండవచ్చు.

యాజకులు, మరియు ప్రత్యేకించి ప్రధాన యాజకుడు, "పాపముల కొరకు అర్పణలను బలులలను" ప్రత్యేకంగా ప్రాయశ్చిత్త దినమునాడు అర్పించుచుండెను. "అర్పణలు" అచేతనమైనవై యుండినవి (నూనె మరియు తినుబండారములతో కూడిన నైవేద్యములు); "బలులు," జంతు బలులై యుండినవి – వధింపబడిన జంతువులు.[5] యాజకత్వ పనుల స్వభావమే బలులర్పించుటయై యుండింది, కాని యేసు మన పక్షమున ప్రధాన యాజకుడై యుండి, తనను తానే బల్యర్పణగా అర్పించుకున్నాడు.

ఈ అవగాహన చొప్పున మనము ఒక సువార్త పరిచారకున్ని minister యాజకుడు ("priest") అని సంబోధించకూడదు ఎందుకనగా ఈయన బలులను అర్పించడు మరియు రక్తప్రోక్షణం చేయడు. వారి యజకులు నిర్వహించు ప్రభు రాత్రి భోజన సంస్కారారాధనలోని ("sacrifice of the Mass") "host" - భగత్ప్రసాదం – "రొట్టె," అభిషేకింపబడిన యాజకుని నోట నుండి వచ్చు మాటల ద్వారా "యేసు శరీరమవుతుందని" స్వాధికారంతో చెప్పుచూ, గనుక వారి యాజకులు నిరంతరము బలులు అర్పించుచుందురని రోమన్ కథోలిక్కు సంఘము నమ్ముతుంది. ఏది ఏమైనా, పరిశుద్ధ బైబిల్ మాత్రం ఇటువంటి ఏ విధానమునైనను బోధించుట లేదు. సువార్త పరిచర్య చేయువారు వాక్యమును బోధిస్తారు. వారు పాపముల కొరకు బలులు అర్పించరు, ఏలయనగా క్రీస్తు తనను తాను మన స్థానంలో, మన పాపముల కొరకు, అది ఎల్లకాలముండునట్లు, ఒక్క సారే బల్యర్పణ చేసుకున్నాడు.

వారి పాపిష్టి బలహీనతనుబట్టి, పాత నిబంధన యాజకులు తమ కొరకు మరియు ప్రజల కొరకు బలులు అర్పించారు. ప్రధాన యాజకుడు ధరించుచుండిన వైభవోపేతమైన వస్త్రముల గూర్చిన వర్ణనలు అనేక ప్రాచీన యూదు రచనలలో కలవు, అయితే అతని అసలైన దుస్తులు అతని "బలహీనతయై" యుండినది.[6] తానే ఒక పాపియై యుండి, "ఏమియు తెలియనివారి యెడలను త్రోవతప్పిన వారి యెడలను" (వచనము 2)[7] ప్రధాన యాజకుడు కనికరము కలిగియుండలేకపోయాడు. ఆయన తన తీర్పులలో మరింత కఠినముగా ఉండకుండునట్లు ఆయనకు కనికరము అవసరముయ్యింది. "తాలిమి" అనే పదం "కనికరముతో" అని అర్థమిచ్చుచున్నది. ఇచ్చుట *metriopatheō* అనే గ్రీకు క్రియా పదము ప్రయోగింపబడింది. గ్రీకులకు, ఈ పదము అత్యధిక కోపమునకును ఉదాసీనతకును మధ్య ఆదర్శవంతముగా నుండిన స్థితిని – అనగా సరిగ్గా సరిపడు ఆందోళనను, సూచించినది.

క్రీస్తు, ప్రధాన యాజకుడుగా, బలహీనతలుగలవాడు కాకున్నప్పటికిని, ఆయన మన బలహీనతలలో మన యెడల సహానుభూతి చూపగలవాడై యున్నాడు (4:15; 7:28). ఆయన "వ్యసనాక్రాంతుడును వ్యాధిననుభవించినవాడునై" యుండెను (యెషయా 53:3). ప్రతి విషయంలోను, ప్రత్యేకించి తన కనికరమును చూపుటలో, ఆయన పాత నిబంధన ప్రధాన యాజకున్ని మించినవాడై యుండెను. ప్రేరేపింపబడిన ఈ పత్రిక రచయిత 2:18 మరియు 4:15లో చిత్రీకరించినట్టుగా, ఏమియు తెలియనివారి యెడల యేసు తాలిమితో ప్రవర్తించాడు.

పాత నిబంధన యాజకుల గూర్చినది Thomas Hewitt యొక్క దండాన్వయము సముచితమైనదై యున్నది: "కాబట్టి అనవసరమైన తీవ్రతను అమలుచేయకుండుట అతనికి అవసరమై యున్నది. ఏలయనగా ఆయన కూడా అదే శిక్షావిధిలో ఉన్నాడు; అట్లయినను, దేవుని ప్రతినిధిగా, ఆయన మరీ సౌమ్యముగా ఉండజాలడు, ఏలయనగా దేవుడు ఎన్నడు పాపమును పట్టించుకొనకుండా ఉండదు."[8]

తెలియక చేయబడిన పాపముల విషయంలో ధర్మశాస్త్రం సర్దుబాటు వసతిని కల్పించినది, గనుక తాను పాపము చేసాడని ఒకడు తెలిసికొనపప్పుడు వాని యెడల అది కనికరము కనుపర్చింది (లేవీయకాండము 4:1–12; 5:14–16; 15:27–29). ఏది ఏమైనా, బుద్ధిపూర్వకమైన తిరుగుబాటుతనముతో పాపము చేసినవాని గూర్చి అసలైన ఏర్పాడు లేకుండినది (సంఖ్యాకాండము 14:29–31; 15:30, 31; చూడుము హెబ్రీయులకు 10:26–29తో పోల్చుము). వారు నశించియున్న స్థితి గూర్చి వారికి ఎరుక లేకపోయినప్పటికిని, ఏమియు తెలియని వారికి సహితం శిక్ష విధింపబడును (లూకా 12:47, 48 చూడుము). ఏది ఏమైనా, "అవి ఉద్దేశపూర్వకమైనవైనా మరియు అనుద్దేశపూర్వరమైనవైనా, క్రీస్తు సకల పాపములకు ప్రాయశ్చిత్తం చెసాడు."[9]

"ఏమియు తెలియని" అనే పదము, యూదులకు తెలియని ఏదో ఒక విషయమును మించిన అర్థమునిచ్చినది: "ఏమరుపాటుతో చేయబడిన పాపములను లేదా వాటి నిర్దిష్ట స్వభావం ఎరుక లేకుండా చేసిన పాపములను వారు ఈ జాబితాలో చేర్చారు. ప్రగాఢావేశంతో లేదా గొప్ప శోధనకులోనై చేయబడిన పాపములను సహితం చేర్చారు."[10]

ఏదైన ఒక పాపము "ఏమియు తెలియక" చేయబడినదైయున్నదో, లేదో అనే విషయాన్ని దేవుడు మాత్రమే నిర్ధరించగలడు. ప్రభువు చేసిన అద్భుతకార్యములను తమ కళ్లారా చూచిన యూదులు "ఏమి చేయుచుండిరో యెరుగరని" (లూకా 23:34) ఎలా వర్గీకరింపబడినారో అర్థం చేసుకొనడం మనకు కొంత కష్టంగానే ఉండవచ్చు, కాని వారిని "ఏమియు తెలియని" వారిగా యేసు వర్గీకరించాడు. అట్లయినను వారు దేవుడు సమకూర్చిన సాధనము ద్వారా క్షమింపబడిరి. సహజంగానే, మారుమనస్సు ఆవశ్యకమైనదై యుండింది. "సహోదరులారా, మేమేమి చేతుమని" ప్రభువును సిలువవేసినవారు అడిగినప్పుడు, పేతురు ప్రకటన చేసిన విషయం కూడా ఇదే (అపొస్తలుల కార్యములు 3:36–38).

అహరోను తన కొరకు మరియు ప్రజల కొరకు కూడ బలులు అర్పింపవలసి యుండినది (లేవీయకాండము 9:7; 16:11, 17). యేసు క్రీస్తు తన పాపముల నిమిత్తము బలులు అర్పింపవలసిన అవసరం లేకుండినదను విషయంలోనే ఆయన ఔన్నత్యమైనవాడని స్పష్టంగా అర్థమవుతుంది (హెబ్రీయులకు 5:3; 7:27), ఏలయానగా ఆయనలో ఏ

పాపమును లేదు (1 పేతురు 2:21, 22; యెషయా 53:9 చూడుము).

**వచనము 4. ఎవడును ఈ ఘనత తనకుతానే వహించుకొనడు గాని, అహరోను పిలువబడినట్టుగా దేవునిచేత పిలువబడినవాడై యీ ఘనతపొందునంటూ** రచయిత తన కరములో నున్న కలమును ముందుకు కదిలిస్తున్నాడు. ప్రధాన యాజకుడు దైవికమైన పిలుపు చేత ఏర్పరచుకొనబడవలసి యుండినది. ఒక ప్రధాన యాజకుడుగా, యేసు దేవుని నియామకమును అంగీకరించాడు. ఆయన తనకై తానే ఏర్పరచుకొనలేదు లేదా ఏ మానవుని చేతనైనను ఏర్పరచుకొనబడలేదు; ఆయన దేవుని చేత ఏర్పరచుకొనబడినాడు.

ఈ ఆలోచన కొంత మేరకు ఆ రోజుల్లో చట్టరీత్యా ఏర్పరచుకొనబడని ప్రధాన యాజకులకు, అతి తరచుగా హేరోదు చేత లేదా రోమీయ అధికారుల చేత ఏర్పరచుకొనబడినవారికి ముసుగువేయబడిన గద్దింపై యుండవచ్చు.[11] ఈ పదవిని కైవశం చేసుకోడానికి వారు కొన్ని పర్యాయములు లంచములిచ్చుచుండిరి, గనుక వారిలో అనేకులు దుర్నీతికి పాల్పడినవారుగా పేరుగాంచి యుండిరి. ఆది కాలములోని యథార్థమైన ప్రధాన యాజకుల విషయంలో ఇట్టి పరిస్థితి లేకుండింది. కొందరైతే గొప్ప సాహసమును మరియు నిజాయితీని ప్రదర్శించారు, ఉదాహరణ దావీదునకు సహాయం చేసిన అబియాతారు (1 సమూయేలు 23:9–14). అహరోను, ఈ వర్గమునకు మూలపురుషుడైనవాడు, కనీసం కొంత మేరకైనా, అతని మంచి గుణము మరియు అతడు మోషేతో కలిగియుండిన మంచి సంబంధమునుబట్టి, ఏర్పరచుకొనబడినవాడై యుండవచ్చు.

ప్రధాన యాజకుడు దేవుని చేత ఏర్పరచుకొనబడవలెను మరియు ఆయన చేత ఆమోదింపబడవలెనను విషయం, యాజకులుగా పరిచారము చేయడానికి వెదకుచుండిన అనర్హులైనవారికి విధింపబడిన కఠిన శిక్ష ద్వారా వక్కాణింపుతో బోధింపబడింది. యాజకులవలె పనులు చేస్తున్నట్టు నటించడానికి ప్రయత్నించుచు, పట్టుబడి, కఠినముగా శిక్షింపబడిన ముగ్గురు మనుష్యుల సంగతి సంఖ్యాకాండము 16:1–35 తెలియజెప్పుచున్నది. ఒక యాజకునిగా ప్రవర్తించడానికి సౌలు తనంతట తానుగా “సాహసించిన” విషయాన్ని తాను స్వాధికారంతో చెప్పుకుంటున్నాడు (1 సమూయేలు 13:12), కాని చివరకు పట్టుబడి, తన ప్రాణమును మరియు తన రాజ్యమును కోల్పోవుట ద్వారా, మూల్యము చెల్లించాల్సి వచ్చింది. రాజైన ఉజ్జీయా దేవాలయములోని ధూపపీఠము మీద ధూపము వేయడానికి ప్రయత్నించాడు, గనుక అతడు కుష్ఠ వ్యాధి చేత మొత్తబడ్డాడు (2 దినవృత్తాంతములు 26:16–21).

“దేవుని చేత పిలువబడుటకు” అవసరమై యుండిన విషయాలకును, ఈనాడు బోధకులను లేదా సంఘంలో పెద్దలను ఎన్నుకొనుట గూర్చిన సంగతులకును ఎటువంటి సంబంధం లేదు. “పిలుపును, నా అంతరంగములో అనుభూతి చెందానని” ఈ రోజుల్లో అనేకులు చెప్పుచుండు విషయంతో కూడ ఎటువంటి సంబంధం లేదు. అపొస్తలుల కాలములో, సంఘ పెద్దలు మరియు సువార్తికులు ప్రత్యక్షంగా పరిశుద్ధాత్మ చేత ఎన్నుకొనబడి నియామకము చేయబడుచుండిరి, ఇది అపొస్తలుల కార్యములు 20:28లో సూచింపబడుచున్నది (అపొస్తలుల కార్యములు 6:1–7; 13:1–3 కూడ చూడుము).[12] సంఘ పెద్దల విషయంలో పరిశుద్ధాత్మ చేత కోరబడిన యోగ్యతలు 1 తిమోతి 3:1–7 మరియు తీతు 1:5–9లో వివరింపబడి యున్నవి. పరిశుద్ధాత్మ కోరుచుండిన యోగ్యతలకు మనుష్యులు

సరిపడినప్పుడు, వారు ఆ యా బాధ్యతాయుతమైన హోదాల్లో నియమింపబడ్డారు. నేడు సహితం మన సంఘాల్లో ఇదే విధానం అమలుచేయబడుట సంఘానికిని సమాజమునకును ఆశీర్వాదకరంగా ఉంటుంది.

క్రీస్తు యొక్క పరిచర్య మావవుడైన యాజకుని పరిచర్య కంటె ఎంతో అధికంగా శ్రేష్ఠమైనది మరియు, ఔన్నత్యమైనదై యున్నదని చూపించడానికి, క్రీస్తు యొక్క యాజకత్వము అహరోను యొక్క ప్రధాన యాజకత్వముతో పోల్చబడాల్సిన అవసరం ఏర్పడింది. యేసు మనకు మధ్యవర్తియై యున్నాడు, మనకు పరలోక సంబంధమైన సహానుభూతి చూపగలవాడై యున్నాడు, మన పాపముల కోసమైన తుది అర్పణయై యున్నాడు, మనకు పరిచారము చేయుటకు దేవుని చేత నియమింపబడినవాడునై యున్నాడు. గనుక విశ్వాసము విషయమై మనము ఒప్పుకొనుచున్నదాని గూర్చి కలిగియున్న మరియు చేపట్టిన విషయంలో మనము సంతోషించి ఆనందించుదాము.

**క్రీస్తు మన ప్రధాన యాజకుడై యుండుటకుగల అర్హతలు (5:5-10)**

**5అటువలె క్రీస్తుకూడ ప్రధాన యాజకుడగుటకు తన్ను తానే మహిమపరచుకొనలేదు గాని**
**-నీవు నా కుమారుడవు, నేను నేడు నిన్ను కని యున్నాను**
**అని ఆయనతో చెప్పినవాడే ఆయనను మహిమపరచెను.**
**6ఆ ప్రకారమే**
**-నీవు మెల్కీసెదెకుయొక్క క్రమము చొప్పున**
**నిరంతరము యాజకుడవై యున్నావు అని మరియొకచోట చెప్పుచున్నాడు.**
**7శరీరధారియైయున్న దినములలో మహా రోదనముతోను కన్నీళ్లతోను, తన్ను**
**మరణమునుండి రక్షించగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించి, భయభక్తులు కలిగి**
**యున్నందున ఆయన అంగీకరింపబడెను. 8ఆయన, కుమారుడైయుండియు తాను పొందిన**
**శ్రమలవలన విధేయతను నేర్చుకొనెను. 9-10మరియు ఆయన సంపూర్ణసిద్ధి పొందినవాడై,**
**మెల్కీసెదెకుయొక్క క్రమములోచేరిన ప్రధానయాజకుడని దేవునిచేత పిలువబడి, తనకు విధేయులైన వారికందరికిని నిత్య రక్షణకు కారకుడాయెను.**

5:5-10లో, గొప్పతనము గూర్చిన మహనీయమైన చిత్రీకరణము ఎదురవుతుంది, ఇటువంటి వర్ణనను మనము లేఖనములలో అరుదుగా చూస్తుంటాము. కాబట్టి ఈ విషయాన్ని యింకా లోతుగా పరిశీలిస్తూ, ఆలోచనాపూర్వకంగా అర్థంచేసుకుందాము.

**వచనము 5. క్రీస్తు కూడ తన్నుతానే మహిమపరచుకొనలేదనేది** మనము చూచుచున్న మొదటి సత్యమై యున్నది. "క్రీస్తు తన్నుతానే మహిమపరచుకొనలేదని" పట్టుబట్టినట్టు చెప్పుచూ రచనయిత బహుశా ఇటీవల తమ్మును తామే నియామకము చేసికొనిన లేదా రాజకీయ ప్రభావం ద్వారా తమ నియామకమునకు ఏర్పాట్లు చేసికొనిన యాజకుల గూర్చిన మరొక సూక్ష్మమైన గుణదోషమును నివేదించుచుండవచ్చు.

వచనములు 4 మరియు 5లో, "మహిమ" మరియు "ఘనత"కు మధ్య గల తారతమ్యమును మనము గమనిస్తున్నాము. ప్రధాన యాజకునికి "ఘనత" అరోపింపబడిందనియు (వచనము 4), కాని క్రీస్తునకు "మహిమ" ఆరోపింపబడిందనియు

(వచనము 5) రచయిత చెప్పుచున్నాడు. తరచుగా ఈ రెండు మాటలు పర్యాయపదములై ఉంటాయి, అయితే "మహిమ" అనేది "ఘనత"ను మించినదై యున్నది. "మహిమపరచబడుట" ద్వారా దైవ సన్నిధి లోనికి ప్రవేశించుటనుబట్టి, ఒకడు "ఘనత"ను మించి యుండును, ఇది ఆయన హెచ్చింపబడుట ద్వారా నెరవేరిన క్రీస్తును గూర్చిన వాస్తవమై యున్నది. యేసు ఒక రాజకుటుంబంలో నుంచి వచ్చిన వాని వలె నటించుచుండెనని బహుశా అనేక మంది యూదులు తమ మనస్సుల్లో అనుకొనియుండవచ్చు, కాని విశ్వాసులకైతే, ఆయన దావీదు కుమారుడు, మెస్సీయాయైనవాడై యుండెను.

ఆయన ప్రత్యేకమైన పదవిలో నియమింపబడిన విషయాన్ని సూచించుటకు "క్రీస్తు," లేదా "అభిషిక్తుడు" అనే పదం, 5వ వచనంలో ప్రయోగింపబడింది. స్పష్టమగా, ఒక్క "అభిషిక్తుడే" (క్రీస్తే) ఉద్దేశింపబడి యున్నాడు. కొందరు యూదులు ఇరువురు మెస్సీయాల రాక కొరకు ఎదురుచూసారు, వారిలో ఒకరు రాజగుననియు, మరొక ఒక యాజకుడుగా పరిచారము చేయుననియు వారనుకున్నారు.[13] ఏది ఏమైనా, క్రీస్తు, రాజుగాను మరియు యాజకుడుగాను, ఈ రెండు పదవులను నిర్వర్తిస్తున్నాడు.

కీర్తనలు 2:7లో నుంచి ఎత్తి వ్రాయబడిన ఉల్లేఖనము – **నీవు నా కుమారుడవు, నేను నేడు నిన్ను కనియున్నాను** అనేది – క్రీస్తు యొక్క కుమారత్వమును సూచించడానికి హెబ్రీయులకు 1:5లో ప్రయోగింపబడింది. ఆయన తన ఉన్నతమైన ప్రధాన యాజకత్వ హోదాకు దైవికముగా నియమితుడయ్యాడని సూచించడానికి ఇదే ఉల్లేఖనము మరొక పర్యాయం ప్రయోగింపబడుతున్నట్లు మనము గమనిస్తున్నాము. తండ్రి ఆయనను ఘనతకెక్కించాడని యేసు యోహాను 8:42లో స్వాధికారంతో పేర్కొన్నాడు. ఆయన తన సొంత పగడ్త కోసం పాకులాడలేదు, సరికదా స్వాభిమానం కోసం తనను తాను హెచ్చించుకోనాల్సిన అవసరమ కూడ ఆయనకు లేకుండింది. ఆయన పరలోకములోనే ఉండి తనకు మహిమను మరియు ఘనతను కలిగియుండగలవాడే, కాని ఆయన వినయపూర్వకమైన విధేయతతో ఇహలోక దారిద్ర్యము మరియు దుర్బలమైన మానవ శరీరము ధరించు నిమిత్తం ఆ నివాసమును వదిలిపెట్టాడు (ఫిలిప్పీయులకు 2:5–11). క్రీస్తు యొక్క కుమారత్వము లూకా 3:38లో ఆదామునకు ఆరోపింపబడిన దానిని మించినదైయున్నది; ఏలయనగా ఆయన దేవుని కుమారుడై యున్నాడు, అయితే ఆదాము కేవలము మానవమాత్రుడును అభాసుపాలయ్యేవాడునై యున్నాడు. పాపము చేయడానికి ఆదాము ఎన్నుకున్నాడు గనుక సార్వత్రిక మరణమునకు కారనభూతుడయ్యాడు; లోబడుటకు క్రీస్తు ఎన్నుకున్నాడు గనుక దానిని అంగీకరించువారందరికి నిత్యజీవము నిచ్చువాడయ్యాడు.

**వచనము 6.** యేసు, కుమారుడై యున్నాడని ఘోషించిన అదే స్వరం ఆయనను **మెల్కీసెదెకు యొక్క క్రమము చొప్పున నిరంతరము యాజకుడై యున్నాడని** గుర్తించింది. ఈ వచనము కీర్తనలు 110:4పై ఆధారపడినదై యున్నది. హెబ్రీ పత్రికలో మొట్టమొదటిసారి, మెస్సీయ యొక్క యాజకత్వము మెల్కీసెదెకు వంటిదై యున్న భావము బయటపెట్టబడుతుంది. క్రీస్తు, మెల్కీసెదెకు క్రమము చొప్పున ఏర్పరచుకొనబడ్డాడు. ఆయన ఒక యాజకుడుగా నియమితుడు చేయబడుటకు ఆయన ఒక ప్రచారోద్యమమును చేపట్టాల్సిన అవసరం లేకుండింది.

వచనములు 5 మరియు 6లో వాస్తవానికి కీర్తనలలోని మూడు ఉల్లేఖనములున్నాయి.

కీర్తనలు 110:1 లోని, "**ప్రభువు** నా ప్రభువుతో సెలవిచ్చిన వాక్కు: 'నేను నీ శత్రువులను నీ పాదములకు పీఠముగా చేయువరకు నా కుడి పార్శ్వమున కూర్చుండుము,'" అనేది 2:7 మరియు 110:4లోని ఉల్లేఖనములను కలుపు జోడింపు పనికివచ్చుచున్నది. క్రీస్తు యొక్క అరోహణము మరియు ఆయన మహిమపరచబడిన సందర్భములలో ఆది సంఘం కీర్తనలు 110:1ని తరచుగా ఉపయోగించుకున్నది. ఏది ఏమైనా, అసమానుడైన కుమారుడు మరియు ఎదురుచూడబడుచుండిన యాజకుడైన ఈయన ఒక్కటే అయియున్నారు. "అని కూడ ఆయన చెప్పుచున్నాడు" (వచనము 6) లోని "ఆయన" అనే వాడు, సామాన్యంగా దేవుడై యున్నాడు, మరియు ఆయన అధికారంతో ఉల్లేఖింపబడి యున్నాడు. కీర్తనలు 110, క్రైస్తవులకు ప్రయోజనకరమైన రుజువుగా నుండు ఒక గ్రంథ పాఠంగా వారి చేత క్రమముతప్పక ఉపయోగించుకొనబడింది గనుక అది మెస్సీయకు సంబంధించిన ఉల్లేఖనమై యున్నదని యూదులు సర్వసాధారణంగా అంగీకరించియుందురు.[14] ఏది ఏమైనా, హెబ్రీ పత్రిక రచయిత "కుమారుని" మరియు క్రీస్తుతో కూడ మెల్కీసెదెకు యొక్క యాజకత్వమును గుర్తించుటలో మొదటివాడయ్యాడు.[15]

"నిరంతరము" అనే పదం పరిపూర్ణత అనే భావమును తెలుపుతున్నది, ఈ పరిపూర్ణత, ఇంతకు మించి మెరుగుపరచబడజాలనిదై యున్నది. కాబట్టి, అహరోను యాజకత్వపు స్థానం మరొకరి చేత నింపబడివలసినదై యున్నట్టుగా, క్రీస్తు యొక్క యాజకత్వపు స్థానం మరొకరి చేత నింపబడాల్సినది కాదు. పాత నిబంధనలోని "నిరంతరము" అనే పదం తరచుగా, "కాలము నిలిచియున్నంతవరకు" అనే అర్థమిచ్చినది. పస్కా పండుగ "నిరంతరము" (KJV) ఆచరింపబడవలసినదై యున్నదని నిర్గమకాండము 12:14 సూచించుచున్నది. అటుతరువాత, సబ్బాతు కూడ "నిరంతరము" ఆచరింపబడవలసినదై యుండినది (నిర్గమకాండము 31:16, 17; KJV). ఆహరోను యాజకత్వము "నిరంతరము" (KJV) ఆచరింపబడవలసినదై యుండినది, అయితే ఈ మాట "వారి తరతరములకు" (నిర్గమకాదము 40:15) అనే వ్యక్తీకరణముతో వర్ణింపబడుతుంది.[16] క్రీస్తు యొక్క యాజకత్వము క్రైస్తవ యుగమందంతటను నిలిచియుంటుంది. ఆ తరువాత ఆయన, రాజ్యమును తండ్రికి మరలా అప్పగిస్తాడు. దాని తరువాత, తండ్రి యొద్ద ఆయన మన కోసం విజ్ఞాపనము చేయడం అసంభావ్యమగునని అగుపిస్తుంది (1 కొరింథీయులకు 15:24–28). నిశ్చయముగా, క్రీస్తు యొక్క ప్రధాన యాజకత్వము మరియు రాజుగా ఆయన చేయు మధ్యవర్తిత్వ పరిపాలన యిక అవసరమై యుండదు. పరలోకంలో యిక పాపమనేది ఉండదు; తత్ఫలితంగా, మన కోసం పాపప్రాయశ్చిత్తార్థమైన బలి యిక అవసరముండదు లేదా యేసు మన కోసం విజ్ఞాపనము చేయాల్సిన అవసరం కూడ ఉండదు (ప్రకటన 21:27; హెబ్రీయులకు 7:25).

**వచనము 7.** క్రీస్తు ఇంకను ఇహలోకంలో ఉన్నప్పుడు, **ఆయన మహా రోదనముతోను కన్నీళ్లతోను, తన్ను మరణమునుండి రక్షించగలవానికి ప్రార్థనలను యాచనలను సమర్పించాడు.** ఆయన బలముగా ప్రార్థించాడనేది, క్రీస్తు యొక్క గొప్పతనము గూర్చి 5:5–10లో చిత్రీకరింపబడిన రెండవ సత్యమై యున్నది. 4:14–16లో, క్రైస్తవులు ప్రార్థించాలని వారికి పిలుపు ఇవ్వబడుతున్నది. 7వ వచనం మనకు ప్రార్థన గూర్చిన సర్వోచ్చమైన మాదిరిని ఇచ్చుచున్నది. క్రీస్తు మన పక్షాన తన ప్రాణమును అర్పించినప్పటికిని, ఈ ప్రార్థనలను మాత్రం ఆయన తన కోసమే అర్పించుకున్నాడు. "పాపులమైన మనపై ఆయనకు కనికరము

కలదా?" అనే ప్రశ్నకు ఇది సమాధానం ఇవ్వడానికి మొదలుపెట్టుచున్నది. "రక్తమాంసములు పరలోకమును స్వతంత్రించుకొన నేరవు" (1 కొరింథీయులకు 15:50), గనుక మహిమపరచబడిన క్రీస్తు శరీరము ఇప్పుడు ఇహమందున్నప్పుడు ఆయన కలిగియుండిన శారీరక బలహీనతలు మరియు దుర్బలతలు లేనిదై యున్నది (ఫిలిప్పీయులకు 3:21). తన సమస్త వేదనలతోను శ్రమలతోను బాధపడుచున్న ఆయన – ఇప్పుడు పరలోకమందుండి – యింకను మన కోసం ఎలా "అనుభూతి" చెందగలడు? ఆయన తన జీవితంలో ఎదుర్కొన్న అత్యంత ఆయాసకరమైన ఆనాటి రాత్రి, ఆయన చెమట "నేల పడుచున్న గొప్ప రక్త బిందువుల వలె ఆయిన" ఆ రాత్రి ఆయనకు పరిపూర్ణంగా జ్ఞాపకమున్నదనేది దీనికి సరిపడు సమాధానమై యున్నది (లూకా 22:44). 7వ వచనం, సమస్త మానవాళి పక్షంగా తాను అనుభవించనై యుండిన మరనమునకు సిద్ధపాటుగా, అంతిమ ఆవేదనను సహిస్తూ, ఆయన గెత్సేమనే తోటలో అనుభవించిన శ్రమను సూచించుచున్నది. యన మానవుల మధ్య సాటి మానవుడుగా జీవించాడు గనుక ఆ రోజులను ఆయన ఎన్నడును మరువలేకున్నాడు.

లూకా, ప్రియమైనవాడును జాలిగుండెలుగలవాడునైన వైద్యుడు, యేసు గెత్సేమనే తోటలో అనుభవించిన శ్రమలను, "వేదన" (*agōnia*; 22:44) అనే పదమును ప్రయోగిస్తూ వర్ణించాడు. క్రీస్తు అనుభవముల విషయంలో *agōnia* అనే పదం వాడబడింది ఇదొక్కసారే; సిలువ శ్రమల సందర్భంలో ఈ పదము అగుపించదు. Thomas Hewitt ఇలా చెప్పుచున్నాడు, "లోక రక్షకుడు అనుభవించిన ఆ గొప్ప వేదన మనకు ఈ జీవితంలో చిరకాలము ఒక మర్మముగానే నిలిచియుంటుంది, మరియు అలాగే ఆయన అనుభవించిన నానా విధములైన శ్రమల కోణాలు కూడా ఒక మర్మముగానే నిలిచి ఉంటాయి."[17] ఇది నిజమై యుండవచ్చు, కాని ఆయన ఆ నాటి రాత్రి గెత్సేమనే తోటలో చేసిన ప్రార్థనలకు సంబంధించిన కొన్ని ఆలోచనలను మనము అన్వేషిద్దాము.

1. ఆ నాటి పరిస్థితులలో తన ధైర్యమును తాత్కాలికముగా కోల్పోయినట్లుండిన యేసు, తనను తాను దేవుని ప్రణాళిక వశం చేసుకున్నాడు. గెత్సేమనే తోటలో ఆయన తన ధైర్యాన్ని తాత్కాలికముగా కోల్పోయినట్లయ్యింది, కాని అది అవమానకరమైన విషయం కాదు. ఈ పరిస్థితి ఆయన మన యెడల మరి ఎక్కువ సానుభూతిగలవాడని సూచించుచున్నది. మన పక్షంగా ఆయన ఇంతటి వేదనను అనుభవించడానికి కనుపర్చుచుండిన తన ఇష్టము చేత మన హృదయములు బహుగా ప్రభావితమగుచున్నవి. యేసు గెత్సేమనే తోటలో చేసిన ప్రార్థనలకు దేవుడు ప్రత్యుత్తరమిచ్చినప్పటికిని, మరణమును "గిన్నె" ఆయన యొద్ద నుంచి తొలగించబడలేదు.[18] ఆయన దానిని "త్రాగకుండా ఉండలేడనే" విషయాన్ని యేసు పేతురుకు సూచించాడు (యోహాను 18:11), మరియు ఆయన "త్రాగడానికి" ఇష్టపూర్వకంగా సంసిద్ధుడై యుండెను. ఏది ఏమైనా, ఆయన గెత్సేమనే తోటలో "బహుగా," దాదపుగా మరణమగునంతగా "చింతాక్రాంతుడయ్యాడు." అప్పుడు పరలోకము నుండి యొక దూత ఆయనకు కనబడి ఆయనను బలపరచెను (మత్తయి 26:38; లూకా 22:43). ఆయన గెత్సేమనే తోటలో శ్రమల ననుభవించుట మరియు మరణమనే "గిన్నె" ఆయన యొద్ద నుంచి తొలగింపబడలేదనే వాస్తవము, మన ప్రార్థనలకు ప్రత్యుత్తరములు రావడం లేదని అనిపించినప్పుడు లేదా మన శోధనబాధల వెనుక గల మర్మమును మనము వివరించలేనప్పుడు మన పట్ల మరి ఎక్కువ సానుభూతి చూపగలుగుటకు ఆయనను

యోగ్యునిగా చేయుచున్నవి.

7వ వచనం, **భయభక్తులు కలిగియున్నందున ఆయన అంగీకరింపబడెనని** సెలవిస్తుంది. "భక్తి" అనే పదమును కొన్ని అనువాదములు "భయము" (KJV) లేదా "దైవ భక్తి" (ASV) అని అనువదించుచున్నవి. ఇచ్చట ప్రయోగింపబడిన పదము ఎక్కువ సాధారణమైన *phobos* అనే పదము కాదు, కాని *eulabeia* అనే పదమై యున్నది, ఇది క్రొత్త నిబంధనలోని హెబ్రీ పత్రికలో మాత్రమే ప్రయోగింపబడింది. (12:28 చూడుము, అచ్చట ఈ పదము "వినయ భయభక్తులు" అని అనువదింపబడి యున్నది.)

ఆయన హృదయము నింపబడి యుండిన దైవ భయము, కేవలము మరణమును గూర్చిన భయమై యుండదు; అది మరణమును గూర్చిన భయమై ఉండినట్లయితే, ఇతర పరిశుద్ధులు ఆయన కంటె ఎక్కువ సాహసవంతులుగా మరణించి యుందురు. ఆయన భయము, "పూజనీయమైన వినయముగల భక్తితో కూడినదై" యుండినది, అనగా తన తండ్రికి సంపూర్ణంగా సమర్పించుకొనిన భక్తియై యున్నదను భావమునిచ్చుచున్నది. ఈ పదము "ఆత్రుత" అనే అర్థం కూడ ఇయ్యవచ్చు. James Thompson ఇలా రాస్తున్నాడు, "ఆత్రుత అనే అవగాహనతో అర్థంచేసికొనబడినప్పుడు, ఈ వాంగ్మూలము యేసునకుండిన తాత్కాలిక నిర్దిష్ట భయం, మరణమును గూర్చిన భయమై యుండింది అనగా, ఆయన ప్రార్థనలకు ప్రత్యుత్తరము వచ్చినప్పుడు, ఆయన ఈ భయమును జయించగలవాడై యున్నాడనే అర్థము నిస్తుంది."[19] Raymond Brown తన గమనికను ఇలా వ్యక్తం చేస్తున్నాడు, "7వ వచనమును ఈ విధంగా అనువదించుట వ్యాకరణ రీత్యా సాధ్యమవుతుంది: '... అంగీకరింపబడుచున్నవాడుగా, ఆయన ఈ భయము నుంచి విడిపింపబడినాడు.'"[20] సంబంధిత వాక్యభాగమును గూర్చిన ఈ అవగాహనతో, ఫిలిప్పీయులకు 4:4–7లో పౌలు ఉపదేశిస్తున్నట్టుగా, మన ఆత్రుతలు తొలగింపబడుచుండుటకుగల సాధ్యతకు అదొక పరిపూర్ణమైన దృష్టాంతమవుతుంది. ఆయనను అతిగా తలమునకలు చేసిన తాత్కాలిక ఆత్రుత తండ్రియైన దేవుని మీదను దొర్లింపబడింది గనుక అది త్వరలోనే తొలగింపబడింది.

పాప భారముతో మరణించుట ఒక భారీ బాధ్యతయై యుండింది, గనుక ఆయన మానవాళి కోసం చేసింది కూడా సరిగ్గా ఇదే. ఆయన మరణం – ప్రభువు దృష్టిలో సహితం, నరావతారిగా – దాదాపు అమితాశ్చర్యమును గొలుపు కార్యభారమై యుండింది. శోధన బాధలను ఎదిరించగలుగుటకు ఆయనకుండిన సంపూర్తి సామర్థ్యం ఆయన సిలువను చేరుకొనక మునుపే, గెత్సేమనే తోటలో పరీక్షింపబడింది.

ఆయన గెత్సేమనే తోటలో ఉండినప్పుడు, సిలువకు చేరుకొనక మునుపే "భయము" మరణము మీదనే దాని దృష్టిని సారించియుండినట్లయితే, మన పాపముల కోసమైన బల్యర్పణగా సిలువ మీద తండ్రి చిత్తమును నెరవేర్చక మునుపే ఆయన మరణించియుండెడివాడు. ఆయన మత్తయి 26:38లో పలికిన పలుకులను ఒకసారి గుర్తుకు తెచ్చుకొనండి, "మరణముగునంతగా, నా ప్రాణము బహు దుఃఖములో మునిగి యున్నది." తన పరిస్థితిని యేసు బాగుగా ఎరిగియుడెను, గనుక తన తండ్రి ఆ సమయంలో ఆయనను ఆదుకొనవలెనని ఆయన వేడుకున్నాడు.

2. యేసు ఒంటరితనాన్ని భరించలేనివాడయి ప్రార్థించుచుండగా, ఆయన ఇతరుల గూర్చే చింతించుచుండెను. సిలువ మీద ఎదురైన పరీక్షను ఎదుర్కోడానికి ఆయన తన

తండ్రి చేత ఒంటరివాడుగా విడిచిపెట్టబడుటను యేసు అంగీకరించగలిగి యుండెను (మార్కు 15:34; కీర్తనలు 22:1లో నుంచి ఎత్తి వ్రాయబడింది). బాధతో కేకలు వేయకుండానే ఆయన దానిని సహించగలిగాడు – కనీసం, ఇలా కేకవేసినట్టు కూడ చెప్పబడలేదు. దానికి బదులుగా, ఇతరుల అవసరముల గూర్చి ఆయన కలిగియుండిన తన చింతను ప్రదర్శించాడు. మరణించుచుండిన దొంగకు ఆశ్వాసం కలిగించాడు మరియు “తండ్రీ, వీరేమి చేయుచున్నారో వీరెరుగరు; గనుక వీరిని క్షమించుమంటూ” తండ్రిని బ్రతిమలాడాడు (లూకా 23:34, 43).

అదే విధంగా మనము కూడ, తన అనుకూల సమయంలో, మన ఆత్రుతలను తొలగించునట్లు, దేవుని అనుమతించడానికి, విశ్వాసంతోను ప్రార్థనపూర్వకంగాను సహించాల్సిన వున్నది. శ్రమనలనేవి సమస్త మానవులు అనుభవించాల్సిన విషయాల్లో ఒక భాగమై యున్నవి. ఆయన తన ఆకలిని తీర్చుకొనునట్లు అరణ్యములో శోధింపబడినప్పుడు క్రీస్తు తిరస్కరించాడు, ఆయనను సిలువకు మేకులతో దిగగొట్టనై యుండిన తన శత్రువుల బారి నుంచి ఆయనను కాపాడుటకు వచ్చువట్లు దేవదూతలకు ఆజ్ఞాపించుటకు ఆయన తృణీకరించాడు.

3. యేసు చేసి ప్రార్థనలకు ప్రత్యుత్తరము వచ్చినప్పుడు, ఆయన బలపరచబడినాడు. బలముగా ఆయన పెట్టిన మొఱ, “అంగీకరింపబడింది.” యేసు యెరూషలేము గూర్చి యేడ్చినట్టే (లూకా 19:41), ఆయన తరచుగా యేడ్చాడు. ఆయన కొంత సేపట్లోనే అతనిని మృతులలో నుంచి సజీవునిగా లేపనైయుండెనని తెలిసియుండి కూడ, యేసు లాజరు సమాధి యొద్ద కన్నీరు కార్చాడు (యోహాను 11:35). యేసు గెత్సేమనే తోటలో ఏడ్చాడంటే, ఆయన మన స్వభావమును అర్థం చేసుకోగలడని అది రుజువుచేయుచున్నది. ఆయన ఏడ్పు బహు బలముగలదై యుండింది. ఆయన చేసిన ప్రార్థనలకు ప్రత్యుత్తరముగా, సకల మానవుల కోసం తన శరీరములో సిలువపై శ్రమనొందుటకును మరియు మరణించుటకును ఆయన సమర్థవంతుడుగా చేయబడ్డాడు (2 కొరింథీయులకు 5:19–21).

యేసు పెట్టిన మొఱ ఆలకింపబడింది, ఏలయనగా దేవదూతలు ఆయనను ఆదుకొనుట ద్వారా మరియు వేదనతో కూడిన ప్రార్థన భారమును వహించి, తద్వారా తన ఆత్రుతను లేదా తాత్కాలిక భయమును జయించడానికి బలపరచబడుట ద్వారా, ఆయన ప్రార్థనకు ప్రత్యుత్తరం ఈయబడింది. ఆ తరువాత ఆయన తన ఇష్టపూర్వకంగానే మన కోసం సిలువకు వెళ్లాడు. “అంగీకరింపబడెను” అనే అభివ్యక్తము, ఆయన ప్రార్థన ఆలకింపబడిందని ధ్వనింపునిస్తుంది.[21] మొదటి యాచన చేయబడిన వెంటనే, మొదట దేవదూత వచ్చాడు (లూకా 23:43), ఆ తరువాత ఆయన చెమట గొప్ప రక్త బిందువులై నేలపడునంతవరకు ప్రార్థించాల్సిన అనుభవం వచ్చింది (లూకా 22:44). ఈ సమయంలో యేసు “మిగుల విభ్రాంతి నొందుటకును చింతాక్రాంతుడగుటకును ఆరంభించాడని” మార్కు ఆయనను వర్ణిస్తున్నాడు (మార్కు 14:33). “నా హృదయం దుఃఖముతో బ్రద్దలగుటకు సిద్ధంగా ఉన్నదని” NEB చెప్పుచున్నది. ఇది కీర్తనలు 69:20లో నున్న మెస్సీయ సంబంధమైన ప్రవచనమునకు అక్షరార్థానువాదమును ఇచ్చుచున్నట్లు అగుపించుచున్నది: “నిందకు నా హృదయము బద్దలాయెను, నేను బహుగా కృషించియున్నాను.” కీర్తనలు 69:21, “చేదు” మరియు “చిరక”ను గూర్చిన ఒక ప్రవచనము, సువార్తల నివేదికలనుబట్టి

చూస్తే, అది అక్షరాలా నెరవేరినట్లు అర్థమవుతుంది, అలాగైతే 20వ వచనమును కూడ మనము అదే విధంగా అర్థం చేసుకోడానికి ఎందుకు సంకోచిస్తున్నాము? యేసు గెత్సేమనే తోటలో అనుభవించిన శ్రమ, ఆయన సిలువ మీద గుండె బ్రద్దలై చనిపోవునంతగా ఆయనను బలహీనుని చేసింది. ఈ లెక్క చొప్పున ఆయన సిలువను మోసికొని గొల్గొతా వైపు వెళ్లుచుండిన సమయంలో సిలువ భారమును మోయలేక సొమ్మసిల్లిపోయాడంటే, ఆశ్చర్యమున్నది! ఆయనతో కూడ సిలువవేయబడిన ఇద్దరు దొంగల కంటే, ఆయనే కలువరిగిరిపై తన ప్రాణాలు త్వరగా కోల్పోయాడంటే, అందులో ఆశ్చర్యపడాల్సిన అంశమేమున్నది? ఈ సమయంలో ఆయనలో ఉండిన శారీరక దౌర్బల్యము, వారు ఆయనను మరి ఎక్కువగా ఎగతాళి చేయునట్లు, సైనికులను మరియు అచ్చట కూడుకొనియుండిన జనసమూహమును పురికొల్పుచుండినదై యుండినట్లు అగుపిస్తుంది; ఇంత బలహీనుడుగా ఉన్నవాడు వారికి ఎలా ఒక రాజైయుండగలడో వారు అర్థం చేసుకోలేకపోయారు! ఆయన గెత్సేమనే తోటలో కన్నీరు కారుస్తూ చేసిన ప్రార్థనలు మరియు ఆయన బలపరచబడుట ద్వారా వచ్చిన ప్రత్యుత్తరము తరువాత, యేసు ఆ నాటి రాత్రి తీర్చబడిన తీర్పులను మరియు మరునాటి అవమానమును సణగకుండానే లేదా ఎవ్విధమైన అసంతుష్టిని తెలుపకుండానే తాళగలిగినవాడయ్యాడు. నిజముగా, ఆయనను సమీపించి అపహసించిన వారందరి కోసం ఆయన ప్రార్థించాడు! గెత్సేమనే తోటలో ఉండినప్పుడు ఆయన "సమస్త జ్ఞానమునకు మించిన సమాధానమును" పునఃరుద్ధరించాడు. ఇస్కరియోతు యూదానైతేనేమి మరియు దొమ్మిగా గుమికూడియుండిన జనసమూహమునైతేనేమి ఆయన ధైర్యంగా ఎదుర్కొన్నాడు.

యేసు సిలువ మరణమునకు సిద్ధపడుచూ, ఏమి సహించాడు? Ray C. Stedman ఈ విషయాన్ని విదితంగా ఇలా వర్ణించాడు:

> యేసు, పాపము కలుగజేయు భావోద్రేకములకు సంబంధించిన దౌర్బల్యములను: దాని అవమానము, దోషభావము మరియు నిరాశతో కూడిన నిస్పృహలను ఎదుర్కొన్నాడనే అంతర్భావాన్ని రచయిత వ్యక్తం చేస్తున్నాడు. పాపము యొక్క ఇనుప సంకెళ్లు ఆయనను బలముగా బంధించుచుండిన అనుభూతిని ఆయన అనుభవించాడు. నీరసింపజేయు నిరాశ, సంపూర్తి నిరుత్సాహము, మరియు సంపూర్తి పరాజయమును కలిగించుచుండిన పరిస్థితి చేత ఆయన క్రుంగదీయబడ్డాడు. *అదంతా ఆయన చేసిన పాపమే అయియుండినట్లుగా*, ఆయన లోక పాపమును భరించనై యుండినందు వలన, సిలువ మీద తండ్రి చేత విడిచిపెట్టబడు ఆ గడియల కోసం ఆయన ఎదురుచూచుచున్నాడు. సంబంధిత ఆలోచనయే ఆయన హృదయాన్ని ఒక నూనె గానుగలో వేసి నలిపివేసినంత పనిచేసింది.[22]

యేసు అనుభవించిన వేదన గుండా మనము వెళ్లుచుండుటను మనము సంపూర్తిగా ఊహించుకొనజాలము. గెత్సేమనే తోటలో దాదాపుగా ఆయనను తలమునకలు చేసిన ఆ సంఘటననుబట్టి అప్పుడే మరణించకుండా, "భక్తిపూర్వకముగా లోబడుటనుబట్టి" (వచనము 7; NIV) ఆయన దానిని సహించాడు. మనరోధనముతో సమర్పించిన యాచనతోపాటు, తన తండ్రి ప్రణాళిక ప్రకారం నడుచుకొనుటకు తనను తాను వశముచేసుకోడానికి ఆయన సంపూర్ణంగా ఇష్టపడుచున్నందునుబట్టి యేసు చేసిన ప్రార్థనకు ప్రత్యుత్తము ఈయబడింది – ప్రత్యుత్తరమియ్యకుండా, ప్రేమగల ఏ తండ్రియైనను ఇటువంటి పరిస్థితిని తట్టుకొనలేదు. ఆయన చేసిన ప్రార్థనలకు "సరే" అనే సమాధానం వచ్చింది.

ఆయనను కాపాడటానికి పన్నెండు వ్యూహములను మించిన దేవదూతల సైన్యసమూహము సంసిద్ధంగా యుండింది, కాని లేఖనములు నెరవేర్చబడవలసి యుండింది (మత్తయి 26:53, 54; లూకా 24:44–48 చూడుము). ఇదంతా తెలిసియుండే, యేసు ఇష్టపూర్వకంగా సిలువకు వెళ్లాడు.

4. క్రీస్తు చేసినట్టుగానే మనము కూడ ప్రార్థించినట్లయితే, మనము ప్రార్థనలు ఆలకింపబడును. యేసు, "మహారోదనముతో చేసిన ప్రార్థన" ఆలకింపబడినందు వలన, మనము కూడ, శ్రమల ద్వారా నేర్చుకునేంత వరకు, మనము చేసే కన్నీటి ప్రార్థనలకు సమాధానం ఇయ్యబడుతుందనే హామీ ఏమైనా ఉన్నదా? కన్నీటిలో ఉన్న శక్తి, మరి దేని లోనూ లేదు – స్పష్టంగా, దేవుని దగ్గర కూడ లేనట్లే అగుపిస్తుంది. B. F. Westcott ఒక ప్రాచీన యూదు నానుడిని ఉల్లేఖించాడు: "దాని ద్వారా కన్నీరు వెళ్లజాలని ఏ ద్వారమైనను లేదు."[23] ప్రతి గృహంలోను కన్నీరు కార్చబడుతుంది, దేవుడు ఆలకిస్తున్నాడు. మనకు ఎదురయ్యే ప్రతి సవాలునకు సరిపడుతూ, దేవుని కృపాకనికరములతో దానిని సహించునట్లు మనము ప్రార్థించుదాము. మనము ఇతరుల కోసం చేసే ప్రార్థనలు, బహు దుఃఖముతో ఉన్నప్పుడు కూడ, నిశ్చయంగా ఆలకింపబడుతాయనే విషయాన్ని మనము జ్ఞాపకముంచుకుందాము.

మరణమును తప్పించుకోడానికి లోకాతీతమైన శక్తిని మన ప్రభువే ప్రయోగించనప్పుడు, మరణము నుంచి మనము అద్భుతకరంగా తప్పింపబడుతామని మనము ఆశించకూడదు! మానవుని రక్షించడంలో దేవుని సౌమ్య హృదయం నిజమైనదని ఆయన దీని ద్వారానే నిరూపించాడు. క్రీస్తు మన కోసం చేసిన కార్యములనుబట్టి మనము ఎన్నో ఆపదల నుంచి తప్పింపబడుచుందుము. యేసు ఇష్టపూర్వకంగా లోబడినందు వలన మనకు ప్రాప్తించు కొన్ని మహిమాన్వితమైన మేళ్ల సారాంశమును ఈ దిగువన చూడవచ్చు:

> క్రీస్తు చేసిన పాపప్రాయశ్చిత్తార్థమైన కార్యము మరియు మరణమును ఓడించి సమాధిపై సాధించిన విజయమునుబట్టి, పాప భారమును, శాపము యొక్క తీవ్రతను, తీర్పునుబట్టి విధివంపబడు జరిమానాను, లేదా నిత్య మరణము మరియు నరకమనగా ఏమిటో, మనము ఎన్నడును ఎరుగము. యేసు, మన ప్రధాన యాజకుడైనవానినిబట్టి, మనకు పాపవిముక్తి లభించింది, మనము స్వతంత్రులముగా చేయబడితిమి.[24]

**వచనము 8. ఆయన కుమారుడై యుండియు, తాను పొందిన శ్రమల వలన విధేయతను నేర్చుకొనెను** అనేది, 5:5–10లో క్రీస్తు గొప్పతనము గూర్చిన చిత్రీకరణములోని మూడవ సత్యమై యున్నది. విధేయత అనగా ఏమిటో క్రీస్తు నేర్చుకొనవలసి వచ్చిందనే విషయం వినడం వింతగా ఉంటున్నది! అయితే ఆయన ఏ సందర్భములోనైనా తిరుగుబాటుదారుగా ప్రవర్తించాడని దీని అర్థం కాదు. ఒక చిన్న పిల్లవాడుగా సహితం, ఆయన ప్రతి విషయంలోను లోబడ్డాడు (లూకా 2:51). "నన్ను పంపినవాని చిత్తము నెరవేర్చుటయు, ఆయన పని తుదముట్టించుటయు నాకు ఆహారమై యున్నదని" ఆయన సెలవిచ్చాడు (యోహాను 4:34). "చేయుటకు నీవు నాకిచ్చిన పని నేను సంపూర్ణముగా నెరవేర్చి భూమి మీద నిన్ను మహిమపరచితినని" ఆయన తండ్రికి ప్రార్థించాడు (యోహాను 17:4). ఆయన ఎల్లప్పుడు విధేయుడై యుండెను మరియు ఎల్లప్పుడు పరలోకమందున్న తన తండ్రి చిత్తమును నెరవేర్చడానికే వెదికాడు. అలాగైతే, ఆయన విధేయతను నేర్చుకొనాల్సిన

అవసరం ఏముండింది?

W. H. Griffith Thomas ఇలా చెప్పుచున్నాడు, "అమాయకత్వము మరియు సద్గుణమునకును మధ్య గల తేడా ఇదే. అమాయకత్వమనేది పరీక్షింపబడని జీవితం, కాని సద్గుణమనేది పరీక్షింపబడిన అమాయకత్వం మరియు అది విజయవంతనైనది."[25] క్రీస్తు ఎల్లప్పుడు లోబడగల *చిత్తవృత్తినే* కలిగియుండెను, కాని విధేయత చూపగల *సద్గుణమును* కలిగియుండటానికి, పరీక్షింపబడవలసిన అవసముండింది. క్రీస్తు, "మరణమగునంతగా, అనగా సిలువ మరణము నొందునంతగా" తన విధేయతను ప్రదర్శించాడు (ఫిలిప్పీయులకు 2:8).

కొంచెం భిన్నమైన దృష్టికోణం ఈ క్రింది విధంగా ఉన్నది:

> దేవుని యెడల విధేయత చూపుట అనగా ఏమిటో, దానిలో ఏమి ఇమిడియుంటుందో క్రీస్తు నేర్చుకున్నాడు, మరియు ఈ లోకంలో ఉన్నప్పుడు మానవ జీవితంలో ఎదురయ్యే పరిస్థితులలో విధేయతను అభ్యసించడానికి కూడ ఆయన నేర్చుకున్నాడు. మత్తయి 26:53 నుంచి, యేసు ప్రదర్శించిన విధేయతలో ఉండిన విశేషమేమిటో ఎంతో కొంత నేర్చుకొనవచ్చు.[26]

సిలువ మీద నుండి ఆయనను దింపి కాపాడుటకు ఆయన దేవదూతల వ్యూహము కొరకు పిలుపునియ్యగలవాడై యుండెను, కాని ఆయన ఇలా చేస్తే అది తన తండ్రి యెడల అవిధేయతను చూపించుట యవుతుంది. యేసు తన తండ్రికి లోబడచుండినాడను ఉత్కృష్టమైన మహిమ గెత్సేమనే తోటలో ప్రదర్శింపబడింది, అచ్చట ఆయన విధేయత సంపూర్ణమై యుండినదిగా అగుపించింది.

**తాను శ్రమ నొందిన విషయముల నుంచి** "ఆయన విధేయతను నేర్చుకున్నాడు." క్రీస్తు అనుభవించిన శ్రమ, సిలువ వలని బాధ మరియు తన శత్రువుల ఎగతాళి వలన అధికమయ్యింది. హెబ్రీ పత్రిక రచయిత మనస్సులో యెషయా 50:4, 5లోని మెస్సీయ సంబంధమైన ప్రవచనం ఉండినట్లు అగుపిస్తుంది:

> అలసినవాని మాటల చేత ఊరడించు జ్ఞానము నాకు కలుగునట్లు, శిష్యునికి తగిన నోరు యెహోవా నాకు దయచేసి యున్నాడు. శిష్యులు వినునట్లుగా నేను వినుటకై ఆయన ప్రతి యుదమున నాకు విను బుద్ధి పుట్టింపగా, నేను ఆయన మీద తిరుగుబాటు చేయలేదు, వినకుండ నేను తొలగిపోలేదు.

"కుమారుడు" శ్రమనొందవలసి వచ్చింది గనుక, దేవుని "కుమారులు" అందరును శ్రమనొందవలసి యుంటుంది (హెబ్రీయులకు 12:5-11).[27]

**వచనము 9.** విధేయత ద్వారా యేసు **సంపూర్ణ సిద్ధి నొందాడు**, లేదా "పరిపూర్ణుడు"గా చేయబడినాడు, యాజకత్వమునకు అవసరమై యుండు ప్రతి అర్హతగలవాడయ్యాడు. "సంపూర్ణత" అనే పదం, ఈ సంయంలో ఆయన నైతిక సంపూర్ణత నొందాడనే అర్థమీయదు, కాని శ్రమ నొందడానికి ఆయన ప్రదర్శించిన వినయముతో కూడిన ఇష్టము, మనకు రక్షకుడై యుండుటకుగాను ఆయనను "సంపూబర్ణసిద్ధి పొందినవానిగా" చేసింది.[28] మానవుడై యుండిన ఏ యాజకుడైనను "సంపూర్ణసిద్ధి పొందినవానిగా" చేయబడినాడని ఎన్నడును చెప్పజాలము.[29] క్రీస్తు, సంపూర్ణ మానవుడై యుండెను, కాని మానవాళి

మేలు నిమిత్తమై ఆయన దేవుని చిత్తమునకు మొత్తంగా సమర్పించుకున్నాడు. కాబట్టి ఆయన తన విధేయతకు ఫలితంగా "సంపూర్ణుడయ్యాడు" మరియు శ్రమల అనంతరం సింహాసనాసీనుడగుటకు కిరీటము ధరింపజేయబడ్డాడు. ఇప్పుడు ఆయన దేవుని కుడి పార్శ్వమున ఉండి ఏలుచున్నాడు. "యేసు అనుభవించిన శ్రమ, ఆయన ప్రధాన యాజకుడై యుండుటకు అవసరమైన అర్హతకు (2:17; 4:14 పోల్చి చూడుము) మరియు ఆయన వలన మానవులు అనుభవించాల్సిన మేళ్లకు పునాదియై యున్నదనే అవగాహన చొప్పున మాత్రమే" ఆయన నేర్చుకున్నాడు.[30]

ఏది ఏమైనా, **తనకు విధేయులైన వారందరిని మాత్రమే ఆయన రక్షించును**. ఇచ్చట సార్వత్రిక రక్షణ గూర్చిన సూచన ఏదియును లేదు; వాస్తవానికి, ఇటువంటి అభిప్రాయమును ఈ వచనము చెరిపివేయుచున్నది. రక్షింపబడుటకుగాను మనము సువార్తకు విధేయులము కావలెను (1 పేతురు 4:17; 2 థెస్సలొనీకయులకు 1:6–10). క్రైస్తవుడు తండ్రి చిత్తమునకు లోబడుట కొనసాగుచుండవలెను (మత్తయి 7:21). "విధేయత, కృప పొందడానికి ఒక పూర్వాకాంక్షితము కాదు, కాని అది విశ్వాసముతో తమ పయనమును కొనసాగించువారి గుణలక్షణమై యున్నది" అనేటటువంటి ప్రకటనలు అనేక మంది వ్యాఖ్యానకర్తలు చేయడమనేది వింతైన విషయమై యుంటున్నది.[31] హెబ్రీ పత్రిక రచయిత చెప్పుచున్నదానితో ఇది సూటిగా ఘర్షణ పడుటలేదా? నిశ్చయంగా, విశ్వసించువాని జీవితంలో విధేయత ప్రదర్శింపబడుతుంది, కాని విధేయులైన వారిని మాత్రమే క్రీస్తు రక్షించుననేది కూడ యింకా నిజమై యున్నది! క్రీస్తు లోబడినట్టుగానే, దేవుని ప్రతి ఆజ్ఞకు, అవి మనకిష్టమున్నా లేకున్నా, అవి మనకు అర్థమైనా కాకున్నా, మనము ఇష్టపూర్వకంగా లోబడవలెను.

లోక రక్షణను సాధ్యం చేయగల దైవమానవుడు, క్రీస్తు మాత్రమే. ఆయనే **నిత్య రక్షణకు కారకుడై** [*aitios*] యున్నాడు. ఈ పదము ఇతరులు అనుసరించడానికి అనుకూలముగా నుండు దారిని అంతటా చాటించు ఒక "అగ్రగామిని" సూచింపవచ్చు. యేసు చేసిన పని ఇదే.[32] రక్షణ, యేసులో గాక ఇతరులింకెవ్వరి వలనను కలుగదు (అపొస్తలుల కార్యములు 4:12).

రక్షణ, విధేయత వలన కలుగుతుందని చెప్పబడుతుంది. అలాగైతే, సువార్తకు అవిధేయులైనవారి గతేమవుతుంది? అలంకారయుక్తమైన ఈ ప్రశ్నను పేతురు 1 పేతురు 4:17లో అడిగాడు. ఈ ప్రశ్నకు సమాధానం స్పష్టంగా ఉన్నది, 2 థెస్సలొనీకయులకు 1:6–10లో పౌలు సంబంధిత సమాధానం చెప్పుతున్నాడు: "సువార్తకు లోబడనివారికి ప్రతిదండన" కలుగును. కేవలము ఆయనకు లోబడుట గూర్చి మాటలాడుచు, ప్రార్థించువారికి రక్షణ లభించదు (మత్తయి 7:21–23). ఇష్టపూర్వకముగా లోబడుట మరియు విధేయత చూపుట, కొందరు స్వాధికారంతో చెప్పుకొనుచుండునట్లు, వెంటనే ప్రారంభం కాకపోవచ్చు; విశేషంగా, అది కాలము గడిచిన కొలది ఆత్మసంబంధమైన ఎదుగుదలతో కలుగుతుంది (2 పేతురు 1:5–11). ఎడతెరిపిలేని విధేయతను యేసు జీవితం సోదాహరణముగా నిరూపించింది. సంక్లిష్టమైన సమయములో ఒకని జీవితంలోని దృష్టికోనము ఆకస్మికముగా మారిపోవచ్చు, కాని మనము కూడ, విధేయతను ఎడతెరిపి లేకుండా ప్రదర్శించినప్పుడు మాత్రమే యేసు సాధించినది మన సొంతమవుతుంది.[33]

**వచనము 10. ఆయన ప్రధాన యాజకుడని దేవుని చేత పిలువబడుట**, 5:5–10లో క్రీస్తు గొప్పతనము గూర్చిన చిత్రీకరణములోని నాలుగవ సత్యమై యున్నది. రచయిత, 6వ వచనంలో ప్రవేశపెట్టబడిన, **మెల్కీసెదెకు** క్రమము చొప్పున పాటింపబడుచుండిన యాజకత్వమును మరలా పేర్కొనుచున్నాడు. మరొక పర్యాయం, ఆయన కీర్తనలు 110ని ప్రస్తావిస్తున్నాడు, ఇది 1:3–5, 13; 6:20; 7:3; 8:1; మరియు 10:12, 13లో కూడ పెర్కొనబడి యున్నది. హెబ్రీ పత్రికలో ఏదైనా ఒక ప్రధానాంశమున్నదా అనంటే, అది కీర్తనలు 110:1 అయియుండవలెను: "... నేను నీ శత్రువులను నీ పాదములకు పీఠముగా చేయువరకు నా కుడి పార్శ్వమున కూర్చుండుము."

క్రీస్తు మన ప్రధాన యాజకుడని "పిలువబడినాడు" (*prosagoreuō*). "పిలువబడినాడు" అనేది క్రొత్త నిబంధనలో ఇచ్చట మాత్రమే ప్రయోగింపబడిన మరొక పదమై యున్నది. అది దేవుని చేత మాత్రమే చేయబడిన ఒక "ప్రకటన" లేక "తీర్పు వినిపించుట"యై యున్నది. యాజకులు దేవుని చేతనే పిలువబడవలసినవారై యుండిరి, లేదంటే వారి పరిచర్యలకు విలువ ఉండదు.

మనకు ప్రధాన యాజకుడై యుండుటకు అవసరమై యుండిన ప్రతి అర్హతకు క్రీస్తు అర్హుడై యుండినాడు. ఆయన నేరుగా దేవుని చేతనే నియమింపబడినాడు. కుమారుడుగా, ఆయన అంతస్తు, మాములు మనుష్యులను లేదా యాజకులను అధిగమించినదై యున్నది, వారు తామే పాపము చేసినవారై యున్నారు (5:3). యేసు, మానవులు అనుభవించు పరీక్షలు ఎదుర్కొన్నాడు, గనుక తద్వారా ఆయన మానవులను అర్థంచేసికొనగలుగుచున్నాడు (వచనములు 7, 8). చివరగా, ఆయన తన సొంత విధేయతనుబట్టి, దేవుని నియమములను కచ్చితంగా శిరసావహించవలసిందేననే విషయాన్ని నేర్చుకున్నాడు (వచనములు 8–10).

యేసు "నిరంతరము" యాజకుడై యున్నాడని చెప్పుట ద్వారా (5:6) వ్యక్తం చేయబడిన దేవుని దృష్టికోణం, అహరోను యాజకత్వ క్రమము ప్రచలితములో లేదనే అంతర్భావమును తెలియజెప్పుచున్నది. పాత పద్ధతులు గతించిపోవుట యనే విషయం ఒక యూదుడు – క్రీస్తును రాజుగా స్వీకరించినవాడు సహితం – అంగీకరించడానికి అత్యంత కష్టముగా నుండిన సత్యములలో ఒకటై యుండినది. ఒకడు వాని మొదటి జీవితమును మరియు తాను దేవుని యెడల పరిశుద్ధుడై యున్నాడని అతడు చెప్పుకోడానికి ఆధారమై యుండిన అంశమును తోసిపుచ్చుట ఆవశ్యకమై యుండినది. అతడు కంటికి కనబడని వాటి కోసం కంటికి కనబడుచున్నవాటిని, అదృశ్యమైన వాటి కోసం దృశ్యమైన వాటిని విడిచిపెట్టాల్సి వచ్చింది.[34] క్రైస్తవ విశ్వాసం మొత్తానికే సాతాను సంబంధమైనదై యున్నదని ఆదర్శప్రాయమైన యూదును భావించాడు. యేసు యొక్క ప్రధాన యాజకత్వము గూర్చిన సత్యమును తన పాఠకులకు వివరించడానికి హెబ్రీ పత్రిక రచయిత చాలినంత సమయమును మరియు స్థలమును తీసుకున్నాడు.

## అంతకంతకు పరిపక్వము కావలెనని ఇయ్యబడిన హెచ్చరిక మరియు మందలింపు (5:11–6:20)

మనము హెబ్రీ పత్రికలోని మరొక మందలింపును గమనించబోతున్నాము. 5:11తో మొదలై, 6వ అధ్యాయం ముగింపు వరకు కొనసాగినది, ఆయన బోధించుచుండిన

విషయాలకు సంబంధించిన మూడవ వర్ణనాత్మకమైన అన్వయమును రచయిత ఇప్పుడు యిచ్చుచున్నాడు. మొదటి మరియు రెండవ హెచ్చరికలు 2:1-4లోను మరియు 3:7-4:16లోను మనకు కనిపిస్తాయి.

సంబోధింపబడిన క్రైస్తవులకు ఒక పద్ధతి ప్రకారంగా ప్రతిపాదించాలని రచయిత ఆశించుచుండిన లోతైన ఆలోచనలను అర్థం చేసుకోడానికి, వారి మానసిక సోమరితనమునుబట్టి వారు కష్టపడుతుండిరి. కాబట్టి, తన పత్రికలోని లోతైన విషయాల జాడను వెలికి తీయక మునుపు, ఆత్మసంబంధమైన పరిపక్వతను అభివృద్ధిచేసికొనుటకుగల ప్రాముక్యత గూర్చి ఆయన వారికి గుర్తుచేసాడు. ఈ స్మరణను ఆయన వారికి 5:11-14లో వ్యతిరేకార్థములో తెలియజెప్పాడు, వారి అపరిపక్వతను బయలుపర్చుచుండిన చిహ్నాములను అచ్చట సూచించాడు.

### అలక్ష్యము వలని వైఫల్యము (5:11-14)

**11ఇందునుగూర్చి మేము చెప్పవలసినని అనేక సంగతులున్నవి గాని, మీరు వినుటకు మందులైనందున వాటిని విశదపరచుట కష్టము. 12కాలమునుబట్టి చూచితే మీరు బోధకులుగా ఉండవలసినవారై యుండగా, దేవోక్తులలో మొదటి మూలపాఠములను ఒకడు మీరు మరల బోధింపవలసి వచ్చెను. మీరు పాలుత్రాగవలసినవారే గాని బలమైన ఆహారము తినగలవారుకారు. 13మరియు పాలు త్రాగు ప్రతివాడును శిశువేగనుక నీతి వాక్యవిషయములో అనుభవములేనివాడై యున్నాడు. 14వయస్సు వచ్చిన వారు అభ్యాసముచేత మేలు కీడులను వివేచించుటకు సాధకముచేయబడిన జ్ఞానేంద్రియములు కలిగియున్నారు గనుక బలమైన ఆహారము వారికే తగును.**

**వచనము 11.** హెబ్రీ పత్రిక వ్రాయబడిన క్రైస్తవులు **వినుటకు మందులయ్యారు**. ప్రాచీన ఇశ్రాయేలీయుల వలె (4:2), వారు వినిన విషయాల నుంచి ప్రయోజనము పొందలేదు. మనము వినుచుండు విషయములపై మనస్సు నుంచుటకును, విన్నవాటిని అన్వయించుటకును విఫలులమగుట వలన ఆత్మసంబంధమైన మన సామర్థ్యములను కోల్పోవచ్చు. మత్తయి 25లోని తలాంతుల గూర్చిన ఉపమానము ఇట్టి అపాయమునకు ఒక చక్కని దృష్టాంతమై యున్నది.

క్రైస్తవుడు ఆత్మసంబంధముగా ఎదుగుచూ ఆత్మసంబంధమైన మందకొడితనమునకు దూరముగా ఉండగలుగునట్లు దేవుని వెల్లడింపులను అధ్యయనము చేయుటలో కొనసాగుచుండవలెను. ఈ క్రైస్తవులు ఆత్మసంబంధమైన ఉన్నత స్థాయిలకు చేరుకొనలేదు (వచనము 11). వాస్తవానికి వారు దిగజారిపోయారు.

తిమోతికి కనీసం ఒక్క "ఆత్మ వరమే" ఉండినప్పటికిని, అతడు ఆ వరమును అలక్ష్యము చేయక (1 తిమోతి 4:14) దానిని ప్రజ్వలింపజేసుకొనవలెనని పౌలు చేత ఆజ్ఞాపింపబడుతున్నాడు (2 తిమోతి 1:6). తిమోతి వలె (2 తిమోతి 2:15). ప్రత్యేక వరము కలిగియుండినవాడే ఇంతటి శ్రద్ధాభక్తులతో అధ్యయనము చేయవలసి యుండినట్లయితే, మనము అంత కంటె తక్కువ చేయవచ్చునని ఎలా అనుకొనగలము? హెబ్రీ పత్రిక వ్రాయబడిన క్రైస్తవులు ఒక విచారకరమైన పరిస్థితి లోనికి కొట్టుకొనిపోయిట్లే,

ఆత్మసంబంధమైన మన మందకొడితనమునకు మనలను మనమే నిందించుకొనవలసి యుంటుంది.

కుమ్రాన్ సమాజమునకు చెందిన మృత సముద్రపు దస్తావేజులు మరియు ఫిలో యొక్క రచనల్లో మెల్కీసెదెకు క్రమమునకు సంబంధించిన యాజకత్వము గూర్చిన అభిప్రాయము పేర్కొనబడినప్పటికిని, సంబంధిత మనోగతము సర్వసాధారణంగా చర్చింపబడలేదు. ఈ అంశము తన పాఠకులకు సుపరిచితమైనదై యుండవందువలన కాబోవు, తన మనస్సులోని ఆలోచనలను వారికి విశదంగా వివరించడానికి రచయితకు కష్టమయ్యింది. ఈ రోజుల్లో సహితం, మెల్కీసెదెకును గూర్చిన ప్రకటనలను అర్థం చేసుకోడానికి నేటి పాఠకులు కష్టపడుచుందురు (7:1–10). ఈ క్రైస్తవులు జాగ్రత్తగా ఆలకించి యుండినట్లయితే, వారు లేఖనములను మరింత లోతుగా అధ్యయనము చేయగలిగి యుండెడివారే.

**వచనము 12.** బోధించడంలో వారు కనుపర్చిన, వారి అపరిపక్వతను బయటపెట్టుచుండిన రెండవ సూచనయై యుండినది: **కాలమునుబట్టి చూచితే మీరు బోధకులుగా ఉండవలసినవారై యుండగా, దేవోక్తులలో మొదటి మూలపాఠములను ఒకడు మీరు మరల బోధింపవలసి వచ్చెను.** వారికి తెలివి లేకుండిందనేది సమస్య కాదు; ఇందుకు విరుద్ధంగా, వారు కలిగియుండిన సమర్థ్యములు వారి పరిస్థితిని మరింత నిందనీయమైనదానిగా చేసాయి. ఇటువంటి పరిస్థితిలోనికి దిగజారిపోవాలని వారు ఎన్నడును ఉద్దేశించలేదు, కాని అలా జరిగిందంటే అందుకు వారి మానసిక సోమరితనమే కారణం.[35] క్రీస్తునందు పసిబిడ్డలై యుండుటలో తప్పేమీ లేదు, ఏలయనగా తన క్రైస్తవ జీవితమును ప్రారంభించు ప్రతి ఒక్కడు దానిని ఆ స్థాయిలోనే ఆరంభిస్తాడు. కొరింథీయులను పౌలు "పసిబిడ్డలు" (*nēpios*; 1 Cor. 3:1) అనియు, అధికంగా వర్ధిల్లిన సభ్యులను "పెద్దవారు" (*teleios*; 1 Cor. 14:20) అనియు వర్గీకరించాడు. ఇతర సహోదరులు, దేవుని చిత్తమును గూర్చిన వారి ఆలోచనల్లో, "సంపూర్ణులు" ("పరిపక్వముచెందినవారు"; NIV) మరియు "సంపూర్ణాత్మ నిశ్చయతగలవారునై" యుండవలెనని పౌలు విన్నవించుకున్నాడు (కొలొస్సయులకు 4:12).

సత్యమును గూర్చిన అతిస్పష్టమైన వివరణను వారు పురోభివృద్ధి చెందిన స్థాయిలో అవగాహన చేసుకొని, దాని విషయమై హర్షించగల స్తోమత కలిగియుండుట, ఈ పత్రిక రచయిత వారికి తన పత్రికను రచించిన క్రైస్తవుల విషయంలో ఆయన ఆశించిన పరిపక్వతయై యుండినది. పసిబిడ్డ ప్రేమించదగ్గవాడే; కాని ఎన్ని సంవత్సరములు గతించినప్పటికిని ఆ బిడ్డ ఒక నిస్సహాయ స్థితిలోనే నిలిచియున్నట్లయితే, వాని పరిస్థితి నిజముగానే ఎంతో దయనీయమైనదై యుంటుంది. ఎన్నో సంవత్సరాలుగా క్రైస్తవులై యుంటున్న స్త్రీపురుషులకు, గొప్ప అర్థసహితమైనవి, ఆకర్షణీయమైనవి, మరియు శక్తిమంతమునై యుండు ఆత్మసంబంధమైన వాస్తవములు ఎరుక లేదంటే, వారిది ఎంత విచారకరమైన పరిస్థితియై యుంటుందో మీరే ఒకసారి ఆలోచించండి!

హెబ్రీ క్రైస్తవులు కొంత ప్రాథమిక బోధలు వినినందు వలన, యేసు క్రీస్తును గూర్చినవి పాత నిబంధనలోని ప్రవచనములు మరియు సంకేతములను వారు అర్థం చేసుకొనగలవారై యుండాల్సింది; కాని లేఖనములలో ఈ అంశములను వారు ఆకళింపు చేసుకొని ఆనందించడానికి చాలినంతగా ఎదుగలేదు. చెవిటితనమునుబట్టిగాని, లేదా

ఇతరత్రాగాని వినడానికి కష్టపడువాడు, వానికి తెలియజెప్పడానికి మనము ప్రయత్నించు ఏదైన ఒక సంజేశమును అర్థంచేసుకోడానికి కూడ కష్టపడుతాడు; ఇచ్చట వర్ణింపబడిన క్రైస్తవులు ఆత్మ సంబంధముగా ఇదే పరిస్థితిలో ఉండిరి.

విశ్వసనీయులైన సకల క్రైస్తవులు వారి తరువాతి తరమునకు దేవుని రాజ్యమును గూర్చిన సత్యములను తెలియజెప్పడానికి చాలినంత ఎరిగియుండవలెను (2 తిమోతి 2:2 చూడుము). వారు పూర్తికాల ఉపదేశకులు ఎన్నటికిని కాకపోవచ్చు, కాని వారు ఆచరణాత్మకమును, అనుదిన అధ్యాపకులై యుండగలరు. ఆది సంఘంలో ఉపదేశించుటకే, ప్రత్యేకముగా నియమింపబడిన ఉపదేశకులుండిరి (ఎఫెసీయులకు 4:11); ఇతరులు ఏ నాటి బోధ ఆనాడు చేయుచుండిరి (అపొస్తలుల కార్యములు 5:32; 8:4). ప్రతి క్రైస్తవుడు – అతడు అత్యుత్తమమైన ఉపదేకుడై యుండజాలకపోయినప్పటికిని – తన నిరీక్షణను "ప్రతిరక్షించుకుంటూ" దాని గూర్చి హేతువు అడుగు ఇతరులకు తగిన సమాధానం ఇయ్యగలుగునట్లు చాలినంత ఎరిగియుండాల్సిన అవసరం ఎంతైన ఉన్నది (1 పేతురు 3:15–16).

ఈ గద్దింపులో, మొట్టమొదటిసారిగా, వారి అపరిపక్వతనుబట్టి రచయిత తన పాఠకులను నిందిస్తున్నాడు. సంఘము ఆరంభించబడినప్పుడు, వారి మీద చేతులుంచబడుట ద్వారా కొందరు ఆత్మసంబంధమైన వరములు పొందారు (1 కొరింథీయులకు 12:28; అపొస్తలుల కార్యములు 8:14–17; 19:1–6; రోమీయులకు 1:11–12; 1 కొరింథీయులకు 12:4–7; 2 తిమోతి 1:6 చూడుము). చాలినంత కాలములోగా వారు బోధకులు కాకుండుటనుబట్టి ఇయ్యబడుచున్న ఈ గద్దింపు, ఉపదేశించుటకుగల అద్భుతకరమైన వరము, ప్రత్యేక వరములియ్యబడిన ఉపదేశకులతో పాటుగా, గతించిపోతుందనే అంతర్భావమును కలిగియున్నది. గనుక వారి స్థానములను తీసికొనునట్లు, పరిపక్వము నొందిన ఉపదేశకులు కాడానికి ఇతరులు వారి స్వాభావికమైన తలాంతులను అభివృద్ధి చేసికొనవలసిన అవసరమున్నది. ప్రత్యేక వరములియ్యబడిన ఈ ఉపదేశకులు లేఖనముల గూర్చిన సంపూర్ణ విపులీకరణము అనుగ్రహింపబడునంత వరకు సంఘమును నడిపించుటలో సహాయం చేసారని ఎఫెసీయులకు 4:8–15 సూచించుచున్నది. ఆరంభ దశలో ఉండిన సంఘము కార్యసార్థకమైన సేవలనందించడానికి బలముగా కట్టుటకుగాను అద్భుతకరమైన వరములు ఉండినవి, కాని క్రైస్తవులైన తరువాతి తరమువారు ఆత్మసంబంధమైన ఎదుగుదల చేత అభివృద్ధి చెందుచుండిన స్వాభావికమైన తలాంతులపై ఆధారపడవలసి వచ్చినది.

ఉపదేశించాల్సిన కర్తవ్యం గూర్చిన ఆలోచన పౌలు మనస్సులో ఉండినదని 2 తిమోతి 2:2ను బట్టి అర్థమవుతుంది: "నీవు అనేక సాక్షుల యెదుట నా వలన వినిన సంగతులను ఇతరులకు బోధించుటకు సామర్థ్యముగల నమ్మకమైన మనుష్యులకు అప్పగింపుము." సంఘము యొక్క భవిష్యత్తు, సత్యము తరువాతి తరమునకు సరిగా సంక్రమింపజేయబడుటపై ఆధారపడియున్నదని పౌలు భావించాడు.

వ్యక్తిగతమైన ఎదుగుదల ఒకని ప్రయాసమునకు ఫలితంగా కలుగుతుంది. ఒకడు ఎదుగనట్లయితే, లేదా విస్వాసమునకు సంబందించిన ప్రాథమిక విషయాలను మర్చిపోవు స్థాయికి తిరోగమించినట్లయితే, అది మనము అనుభవించాలని క్రీస్తు ఆశిస్తున్న విషయానికి వ్యతిరేకమైన పరిస్థితియవుతుంది. తీవ్రమైన ఈ గద్దింపు హెబ్రీ క్రైస్తవుల సమావేశంలో

పఠింపబడుచుండగా వినుచుండిన వారందరిని అది మేల్కొల్పవలసి యుండినది.

"ఉపదేశించు బాధ్యతను చేపటాడ్డానికి నేను ఇష్టపడుట లేదు కాబట్టే నేనొక ఉపదేశకునిగా ఎదుగాలని ఆశించడంలేని" ఎవరో ఒకరు చెప్పుచుండు మాటలు మనకు వినబడువచ్చు. ఒకడు ఉపదేశకుడుగుట గొప్ప బాధ్యతతో కూడినదై యున్నదనే విషయాన్ని యాకోబు చెప్పుచున్నాడు ఇతరులకు బోధింపగోరువారికి మరింత కచ్చితమైన తీర్పు ఉంయుందని ఆయన చెప్పుచున్నాడు (యాకోబు 3:1). అయితే విశ్వాసులు ఇతరులతో సువార్తను పంచుకొనగలుగు స్థాయికి ఎదుగకుండునట్లు తీవ్రమైన తీర్పు గూర్చిన ఈ వాస్తవము వారిని నిరుత్సాహపచకూడదు. మనము సత్యమును ఇతరులకు విశ్వయనీయముగా తెలియజెప్పినప్పుడు, మనము వారికి ఒక్క గొప్ప దీవెనయవుదుము. దేవుడు మన బోధను మరియు మన ద్వారా సువార్త సందేశమును విను వారిని కూడ ఆశీర్వాదిస్తాడు. క్రైస్తవునికి ఇతరమైన కొన్ని విషయాలు కలిగించు సంతోషము కంటె మరింత ఎక్కువ సంతోషం, క్రైస్తవుడు ఒకనికి సువార్తను అందించి ఆ మీదట అతడు ప్రభువు నంగీకరించునట్టుగా చేసినప్పుడు కలుగుతుంది. ఈ విషయాన్ని పరిశుద్ధుడైన యోహాను ఇలా వర్ణిస్తున్నాడు: "నా పిల్లలు సత్యమును అనుసరించి నడుచుకొనుచున్నారని వినుట కంటె నాకు ఎక్కువైన సంతోషము లేదు" (3 యోహాను 4).

దేవోక్తులలో మొదటి మూల పాఠములను గూర్చిన భావము, పాత నిబంధన మరియు క్రొత్త నిబంధన బోధలకు వర్తిస్తుంది. పాత నిబంధనలోని నియమము "జీవవాక్యములు" ("living oracles") అని అపొస్తలుల కార్యములు 7:38లో సూచింపబడింది. దీనినే రోమీయులకు 3:2 "దోవోక్తులు" ("oracles of God") అని చిత్రీకరిస్తుంది. క్రొత్త నిబంధన సిద్ధాంతము కూడ "దేవోక్తులు" ("utterances of God") అని పిలువబడింది (1 పేతురు 4:11). ధర్మశాస్త్రం ఇశ్రాయేలీయులను క్రీస్తు బోధల కొరకు సిద్ధంచేసింది. దానికి "క్రీస్తు నొద్దకు నడిపించు బాలశిక్షకుడు" ("tutor to lead us to Christ") అని పేరు పెట్టబడింది (గలతీయులకు 3:24). ఇది ప్రత్యేకించి యూదులకు బాలక్షికుడుగా పనిచేసింది, కాని అన్యజనులైన క్రైస్తవులకు ఉపదేశకుడుగా కూడ నిలిచిపోయింది. మనము పాత నిబంధనలో నుంచి విధేయతా సూత్రములను నేర్చుకొనుచున్నాము, అయితే క్రొత్త నిబంధనలో నుంచి నేడు మనము లోబడాల్సిన విధేయతా సూత్రాములను నేర్చుకొనుచున్నాము.

హెబ్రీయులకు 6:1లో, "క్రీస్తును గూర్చిన మూలోపదేశము" అనే ఒక రిఫరెన్సును మనము చూస్తున్నాము. "దేవోక్తులకును" మరియు క్రీస్తు సూత్రములకును మధ్య తారతమ్యముండవచ్చు, కాని పేర్కొనబడిన విషయాలో ఒక దైవ నియమము నుంచి మరొక దైవనియమము ఒకదానితో మరొకటి కొంత కలిసిపోతున్నాయి ("overlap"). "సూత్రములు" (*stoicheion*) "వర్ణమాలలోని అక్షరాలు" అనే అర్థమీయవచ్చు లేదా భౌతిక విశ్వము నిండియున్న ప్రాథమికమైన "అంశాలు" అని కూడ అర్థము నీయవచ్చు (2 పేతురు 3:10–12).[36] అనగా, "నీవు క్రైస్తవ్యము యొక్క మూల పాఠములను మరొక పర్యాయం నేర్చుకొనవలసి యున్నదనేది" దీనిలోని అభిప్రాయం. ఒక విధంగా మనము నేర్చుకొనిన మూల పాఠములను మనము ఎన్నడు మర్చిపోము లేదా విడిచిపెట్టము, కాని మనము వాటిని పునఃరుచ్చరిచ్చడం కొనసాగించము ఎందుకనగా మనము మాటలను ఎడతెరిపిలేకుండా ప్రయోగిస్తుంటాము గనుక అవి అక్షరములను మన సహజ స్వభావంలోనే

ఒక భాగంగా చేసాయి. మరొక సందర్భములో, మూలోపదేశములను నేర్చుకొనకపోవుట, పైచదువుల్లో లెక్కలు చేసే విధ్యార్థి గుణకారం పట్టికలను ఎన్నడూ నేర్చుకొననివాని వంటి పరిస్థితి అవుతుంది. గనుక వాడు ప్రతి లెక్కకు, గుణకార పట్టికలను మొదటి నుంచి పదే పదే గుర్తుచేసుకోవలసి వస్తుంది.

దేవుని వాక్యములో పాలు (milk) ఉన్నది మరియు "మాంసము" (KJV) లేదా **బలమైన ఆహారము** ఉన్నది. మనము "పాలు" మాత్రమే స్వీకరించే స్థితిలో నిలిచిపోవుట ఎంతో అవమానకరమైన పరిస్థితై యుంటుంది. మొదటి శతాబ్దములోని పరిస్థితి ఎక్కువగా ఇలాగే ఉన్నట్టు అగుపిస్తుంది అందుకే పౌలు దీనిని ఒక ఉదాహరణంగా ప్రయోగిస్తున్నాడు (1 కొరింథీయులకు 3:1, 2).

**వచనము 13.** "పాలు త్రాగే క్రైస్తవులు" **నీతి వాక్య విషయములో అనుభవము లేనివారై యున్నారు**. లేదా "నీతి వాక్య విషయములో నిపుణత లేనివారై యున్నారు" (KJV). కొరింథీయులలో ప్రేమ కొరతగా ఉండుట వలన వారి ఎదుగుదల నిరోధింపబడింది. పురోభివృద్ధిని ఆటంకపర్చేది ఎల్లప్పుడు కొరవడియుండి తెలివి ఒక కారణం కాదు, ఏలయనగా కొరింథు పట్టణంలోని సంఘము తెలివిని సమకూర్చుకొనుటకు అవసరమై యుండిన ఆత్మసంబంధమైన సకల వరములను కలిగియుండింది (1 కొరిథీయులకు 1:5–7). దేవుని వాక్య ధ్యానం వారిలో కొరవడింది, ఇది కేవలము వాక్యమును చదువుటను మించినదై యున్నది లేదా పాలే సరిపోతుందని కొందరు బోధకులు అనుకుంటున్నట్లు అగుపిస్తుంది గనుక ఈ బోధకులు మూలోపదేశములను మించి బోధించరు – బహుశా వారి సొంత తెలివి తక్కువగా ఉంటున్నది కాబోలు. ఇతర బోధకులు వారి సంఘ సభ్యులకు అర్థంకాని అతి గంభీరమైన బోధలు చేస్తుంటారు. మనము మూలోపదేశములను మరి యు వాటితోపాటు ఎక్కువగా పురోగమించిన సూత్రములను కూడ బోధించవలసిన అవసరమున్నది. "మాంసము" పెట్టకుండా, ఒక బోధకుడు తన సంఘ సభ్యులు బలమైన ఆహారము ఆరగించుటకు "నిండుగా ఎదిగినవారు" అవుటకు ఎలా సహాయం చేయగలడు?

**వచనము 14.** ఈ వచనములోని ప్రస్తావన **వయస్సు వచ్చినవారిని**, లేదా ఆత్మసంబంధంగా వివేచించడంలో "పరిపూర్ణ వయస్సువచ్చినవారిని" గూర్చినదై యున్నది. ఇటువంటి క్రైస్తవులు చాలా వృద్ధులైనవారై యుండకపోవచ్చు. వయస్సు వచ్చినవారికిని 13వ వచనంలోని "శిశువు"నకును మధ్య కొంచెము తారతమ్యమున్నది. "శిశువై"యున్న వ్యక్తి తన అంతిమ రక్షణ స్థాయికి ఎదుగునట్లు "వాక్యమను పాలను" త్రాగవలసి యుంటుంది (1 పేతురు 2:2–3). ఎడతెరిపిలేకుండా దేవుని వాక్యము యొక్క లోతుల్లోనికి వెళ్తూ, నేర్చుకున్న దానిని *అభ్యసిస్తూ,* ఒకడు త్వరలోనే **మేలు కీడులను వివేచింపవచ్చు**. ప్రతి పరిశుద్ధుని లక్ష్యము ఇదే అయియుండవలెను. హెబ్రీ పత్రిక, ఉదాహరణ ఒక సవాలై యున్నది ఎందుకనగా ఈ పత్రికలో ఎక్కువ **బలమైన ఆహారమున్నది**. గనుక ఈ పత్రికను జాగ్రత్తగా అధ్యయనంచేస్తూ సంబంధిత అవగాహనను నిర్ధరించుకొడం, మనము మన సొంత ఆత్మసంబంధమైన స్థాయిలను అంచనా వేసికోడానికి ఒక మార్గమై యున్నది.

# అన్వయము

**కార్యసార్థకమైన ప్రధాన యాజకుడు (5:1, 2)**

ప్రధాన యాజకుడైనవాడు మనుష్యులసలో నుంచి ఏర్పరచుకొనబడి, దేవుని చేత నియామకము చేయబడవలసి యుండెను. పాప ప్రాయశ్చిత్తార్థమైన బలులు ఆయన అర్పింపవలసి యుండినది, మరియు ఏమియు తెలియనివారి యెడలను త్రోవతప్పినవారి యెడలను తాలిమితో మెలగవలసి యుండినది.

ఈ అర్హతలకు అహరోను సరిగా సరిపోయినవాడై యుండెను. కనాను దేశంలో ప్రవేశించకుండునట్లు ఇశ్రాయేలీయులు చేసిన పనుల విషయంలో ఆయన మరియు మోషే దుఃఖముతో వారి ముఖములను నేల మోపారు. దారి తప్పిపోయిన వారిని, దేవునికి విరోధముగా తిరుగుబాటు చేయుచుండినవారిని మరియు ప్రజల కోసం దేవుడు నియామకము చేసిన నాయకులను వారు బ్రతిమలాడారు (సంఖ్యాకాండము 14:5).

ప్రజలకు పరిచారము చేయుట, దుఃఖములోను, విచారములోను మరియు దోషభావముగలవారికిని సహాయపడుట ప్రధాన యాజకుని కర్తవ్యమై యుండినది. ఆయన అర్పించుచుండిన ప్రతి బల్యర్పణ వెనుక ఉండిన ఉద్దేశమును ఆయన ప్రజలకు వివరించాడు, తద్వారా వారు తమ పాపములతో సరైన విధంగా వ్యవహరిస్తూ క్షమాపణను అంగీకరించునట్లు వారికి సహాయం చేసాడు. దేవుడు ఇశ్రాయేలీయులను మన్నించాలని, అహరోను, మోషేతో కూడ, దేవుని బ్రతిమలాడాడు (సంఖ్యాకాండము 14:11–19). దేవుడు వారి ప్రార్థనకు ప్రత్యుత్తరమిచ్చాడు, కాని వారు చేసిన పాపములకు సమయబద్ధమైన ప్రాపంచిక మరణ శిక్ష నుంచి దోషులను తప్పించుకొననియ్యలేదు (సంఖ్యాకాండము 14:20–24).

**దేవుని విషయమైన మన జ్ఞానము (5:1, 2)**

మన ప్రధాన యాజకుడుడైన యేసు క్రీస్తు యొక్క ప్రత్యక్షత ద్వారా మనకు మన తండ్రియైన దేవుని విషయమైన జ్ఞానము లభిస్తుంది. సంబంధిత అధిక శాతం సమాచారము మనకు హెబ్రీ పత్రికలో దొరుకుతుంది, మరెచ్చటను దొరకదు. మనము దేవుని ఎరిగియున్నాము ఎందుకనగా మనము ఆయనను మరియు ఆయన స్వభావమును క్రీస్తు నందు బయలుపరచబడిన విధంగా చూస్తున్నాము (యోహాను 14:5–11; కొలొస్సయులకు 2:9). దేవుని వాక్యమును అధ్యయనము చేయుట ద్వారా విశ్వాసమునుబట్టి మనము క్రీస్తును ఎరిగియున్నాము, ఆయన ఈ లోకంలో శారీరకంగా ఉన్నప్పటి వలె ఇప్పుడు ఆయనతో కూడ ఏదో "వ్యక్తిగతమైన లేదా సన్నిహితమైన అనుభవమునుబట్టి" కాదు.

తండ్రి, కుమారుడు, లేదా పరిశుద్ధాత్మ నుంచి క్రైస్తవుడు ప్రత్యక్ష "అనుభవం" కలిగియుండడు. మొదటి శతాబ్దములో పరిశుద్ధాత్మ చేత ప్రేరేపింపబడిన అపొస్తలులతో ప్రభువు మాటలాడినట్టుగా ఈ రోజుల్లో మనతో సూటిగా మాటలాడడు. దేవునితో "వ్యక్తిగతమైన లేదా సన్నిహిత అనుభవం" కలిగియుండుటకు అనేకులు వాంఛిస్తుంటారు, కాని ఈ కోరిక లేఖనముల కంటె ఎక్కువగా భావోద్రేకముపై ఆధారపడినదై యున్నది.

దైవికమైన ఏ ప్రత్యక్షత లేదా అద్భుతమైనను స్వతంత్రంగా పనిచేయదు, సరికదా

ఎవరైనా ఒకరు తాను "దైవికమైన" అనుభవమును సూటిగా అనుభవించాడని స్వాధికారంతో చెప్పెడి విషయం ఆధారంగా మనము దానిని నమ్మవలెనని దేవుడు కూడ ఆశించడు. తన అనుభవముల గూర్చి ఆయన స్వాధికారంతో చెప్పుచుండిన విషయాలను పౌలు "అపొస్తలుని యొక్క చిహ్నములతో" మద్దత్తును కూడగట్టుకొనగలిగాడు (2 కొరింథీయులకు 12:12). నేటి విశ్వాసులు ఇలా చెప్పలేరు!

**ఏమియు తెలియనివారి యెడలను త్రోవతప్పినవారి యెడలను వ్యవహరించుట (5:2)**

స్తోయికులలో, పాపుల పట్ల ప్రదర్శింపబడిన మృదుత్వము నిరర్ధకమైనదిగా అగుపించియుండవచ్చు. ప్రగాఢ వాంఛ మరియు కనికరము అవసరంలేవని వారనుకున్నారు. "సక్రమ రీతిలో నడుచుకొను ఏ సమాజంలోనైనను వారు నష్టదాయకమైన నసయైయున్నారనేది" ప్రగాఢ వాంఛగలిగి యుండినవారి యెడల వారికుండిన వైఖరి యుండినది.[37] ఏది ఏమైనా, సంఘము, – క్రీస్తు ఉండినట్టుగానే – "బలహీనులు మరియు ... దుర్బలులు" (12:12, 13) గూర్చి ఎల్లప్పుడు అధికంగా చింతించుచున్నదై యుండవలెను. ప్రధాన యాజకుడు, మనుష్యులలో మిక్కిలి ప్రముఖమైనవాడై యుండినవాడు, నిరంతరాయంగా సహాయము అవసరమై యుండినవారి యెడల సున్నితమైన కనికరముగలవాడై యుండవలసి యుండినది.

నిజముగా, మొండి పట్టుదలగల పాపులుంటారు; కాని పెడదారి పట్టింపబడిన అనేకమైన ఇతర ఆత్మలు "కాపరిలేని గొఱ్ఱెల వలె" ఉంటున్నారు (మత్తయి 9:36). మనము వీరిపై కనికరముగలవారమై యుండవలెను, మరొక ప్రక్క మనము సహితము శోధింపబడకుండునట్లు చూచుకొనవలెను (గలతీయులకు 6:1 2; NKJV). వారు తిరిగి దేవుని యొద్దకు రావలెనని ఆశించవచ్చు, అట్లయినను వారు తమంతట తాముగా మార్గమును కనుగొనజాలరు. బలహీనులైన పరిశుద్ధుల పట్ల "కాపరులై" యుండాల్సిన కర్తవ్యము పెద్దలకు ఒక ప్రత్యేకమైన విధియై యుండగా (13:17), పొరబడుచుండు సహోదరులకు సహాయం చేయాల్సిన కార్యభారము ప్రతి క్రైస్తవ విశ్వాసిపై ఉన్నది.

పెద్దలు మరియు సువార్తీకులు చేయాల్సిన పనులు పాత నిబంధనలోని నిజమైన యాజకుని పనులతో కొన్ని పోలికలుగలవై యున్నవి. దేవుని సంఘములోని నాయకులు వారిని ఆశ్రయించినవారి ఆత్మసంబంధమైన అవసరములను తీర్చవలెను. పరిచారకుడైన నాయకుని కార్యభారము, సంఘము సంతోషముగా ఉండాలంటే వారికి చెప్పవలసిన విషయాలను మించినదై యున్నది. దేవుని వాక్యము బోధించువాడు కేవలము "మంచి సలహాలిచ్చువాడు ... , ఎలా సంతోషము ఉండాలో, లేదా జీవితంలో ఇతరులను ప్రభావితం చేయడంలోను, సఫలీకృతులగుటలోను ఎలా ప్రవర్తించాలో సూచించు కొన్ని ఆహ్లాదకరమైన ఆలోచనలిచ్చువాడు మాత్రమే కాదు. ఆయన దేవుని పక్షాన వారితో ముచ్చటించువాడై యుండవలెను."[38] సంఘములోని ప్రతి ఒక్కరి పేర్లను పేర్కొంటూ వారి కోసం ప్రతి దినము ప్రార్థించుట పెద్దలు మరియు బోధకుల బాధ్యతయై యున్నది.

ఎవరైన సంఘ సభ్యులకు ఏదైన ఒక సమస్య లేదా బలహీనత ఎదురవుచున్న విషయం విదితమైన వెంటనే, సంఘ నాయకులు వారిని సందర్శించడం నేటి నాయకులకు ఎదురవుతున్న అతి గొప్ప ఆవశ్యకతయై యున్నది, ఏమియు తెలియనివారి

యెడలను త్రోవతప్పినవారి యెడలను సార్థకముగా వ్యవహరించగలుగుటకు, త్రోవతప్పిపోతున్న సహోదరుడెవరో మొదట కనుగొనవలెను, అతడు చేసిన తప్పేమిటో తెలియజెప్పవలెను, ఆ మీదట అతడు దానిని జయించగలుగునట్లు అతనితో కూడ కలిసి ప్రార్థించవలెను. పాపము పట్ల సౌమ్యముగా ఉండుట చాలా సులభం మరియు దానితో సముచితంగా వ్యవహరించుట చాలా కష్టం!

ప్రధాన యాజకునికి తన సొంత బలహీనతలున్నట్లే, మనకు కూడ ఉంటున్నవి. ఈ విషయాన్ని మనస్సులో ఉంచుకొని మనము తప్పిదము చేయు సహోదరుని సమీపించవలెను. గలతీయులకు 6:1, 2లో నెరవేరబడాల్సినది అత్యవసరమైన ఒక ఆజ్ఞ ఉన్నది: "తానును శోధింపబడుదునేమో అని తన విషయమై చూచుకొనవలెను." తప్పిదము చేసినవానిని కనికరముతో గద్దించగల సాహసం యౌవనులు అరుదుగా కలిగియుందురు. పెద్దలు మరియు వయస్సుమళ్లిన పరిచారకులు వారి బాధ్యతను చేపట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది. పాపము చేసినవాడు వాని ఆంతర్యములో అనారోగ్యస్థుడై యుండి, తరచుగా మార్గనిర్దేశకము కోసం వాంఛించుచుండును. అతడు బహుశా బలహీనుడైన ఒక మాదిరిని (సహోదరుని) అనుసరించియుండవచ్చు. సంఘములోని ప్రతి పెద్ద, వాస్తవానికి పరిపక్వత చెందిన ప్రతి క్రైస్తవుడు. దైర్యమునిచ్చు మాటలతో నీతి మార్గమును చూపింవలసి యున్నది. మనమెన్నడును అతిగా కఠినులమై యుండరాదు; గలతీయులకు 6:1, 2లోని ప్రతి విషయమును పాటించవలెను. హెచ్చరికలు అతి జాగ్రత్తతో చేయబడవలెను.

**దేవునికి ఘనత (5:4, 5)**

సంఘ పెద్ద యొక్క యెగ్యతలు 1 తిమోతి 3:1లో పరిచయము చేయబడియున్నవి: ఎవడైనను అధ్యక్షపదవిని ఆసించిన యెడల, అట్టి వాడు దొడ్డ పదవిని ఆపేక్షించుచున్నాడను మాట నమ్మదగినది." ఈ కోరిక ఆవశ్యకమైనది కాదు; "తప్పనిసరి" అనే విషయం కోరిక పేర్కొనబడిన తరువాత చెప్పబడి, పాఠ్యభాగములో తరువాత పేర్కొనబడిన సంబంధిత ఒప్పందములన్నిటికి వర్తించుచున్నది. ఈ పదవిని బాహాటముగా ఆశించువాడు సర్వసాధారణంగా ఘనతకెక్కింపబడవలెనను కోరిక కలిగియుంటాడు, పరిచారము చేయు కోరిక కాదు. సంఘంలో ఒక పెద్దయై యుండుట "దొడ్డ పనియే," గనుక అట్టి పదవికి తగ్గ యోగ్యతలు కలిగియుండవలెనని ఒకడు అపేక్షించవలెను. ఏది ఏమైనా సంఘములో అట్టి పదవిని "అపేక్షించుట" పెద్దలు మరియు డీకనులు వహించు పాత్రలు అపార్థము చేసుకొనబడు దృక్పథమును చూపిస్తుంది. ఒకడు యోగ్యుడని వారు నమ్ముతున్నట్లయితే వారే అతనిని ఎన్నుకొనడం మంచిది; ఎందుకనగా అతడు చేయు పరిచారము సంతోషముతో చేయదగినదై యున్నది.

సంఘ పెద్ద లేదా డీకను చేపట్టు పాత్రకు ప్రజల నుంచి తక్కువ ఘనత లభించును. ఈ పదవులను స్వీకరించువారు ఆత్మల ప్రధాన కాపరి (1 పేతురు 5:1–4) చేత వారికి ప్రధానము చేయబడు ఘనతకై వేచియుండుటకు ఇష్టపడుచున్నవారై యుండవలెను. క్రీస్తు తన స్వాతిశయమును వెదకలేదు; విశేషంగా, దానికి బదులుగా, ఆయన గూర్చి దేవుడు తన కుమారత్వమును ప్రకటించి ఆయనను నియమించునట్టు అనుమతించాడు (హెబ్రీయులకు 5:5, 6). ఆయన "తన్ను తాను మహిమపరచుకొనలేదు"

(యోహాను 8:54 చూడుము; 17:1, 5; అపొస్తలుల కార్యములు 3:13).

సంఘము యొక్క ఆమోద ముద్ర లేకుండా సంఘ పెద్దగా పని చేయవలెనని ఎవడును అనుకొనకూడదు. సంఘ సభ్యులు తమ సొంత పెద్దలను ఎన్నుకొందరు (అపొస్తలుల కార్యములు 6:3). అయోగ్యుడైన స్నేహితుని, బంధువును, లేదా సొంత బృందములోని వానిని దాని సంఖ్యకు చేర్చు నాయకత్వము ఇటువంటి చర్యకు తగిన మూల్యము చెల్లింపవలసి వచ్చును. అది అయిష్టముతో కూడిన ఆగ్రహమును రేపవచ్చు లేదా సభ్యులు సంఘమును వదిలిపెట్టి వెళ్లిపోడానికి కారణము కావచ్చును.

యాజకుల విషయంలో కోరబడిన పాత నిబంధన నియమములు, క్రొత్త నిబంధనలోని సంఘ పెద్దల విషయంలో కోరబడినటువంటి అవే యోగ్యతలు కావు, కాని విధేయతకు సంబంధించిన దేవుని సూత్రములు మాత్రం అవే. అవి విదితంగా ప్రకటింపబడినా లేదా వాటి అంతర్భావమును తెలిపినా, క్రైస్తవ నాయకుడు దేవుడిచ్చిన మార్గనిర్దేశ నియమములను పాటించవలెను.

**యేసు గెత్సేమనే తోటలో చేసిన ప్రార్థనకు దేవుడు ఎలా ప్రత్యుత్తరమిచ్చాడు (5:7)**

దేవుడు మనము చేసే ప్రార్థనలకు ముప్విధాలుగా ప్రత్యుత్తరమిస్తాడని మనము తరచుగా చెప్పుకొనుచుందుము: “సరే,” “లేదు,” లేదా “కొంచెమాగు.” ఇటువంటి మాటలు బైబిలులో అక్షరాలా అవే మాటలు పేర్కొనబడలేదు గనుక, వాటిని మనము ఆమోదించి అన్వయించు విధానంలో కొంచెం జాగ్రత్త వహించుట యుక్తము.

కార్యసార్థకమైన ప్రార్థనలకు షరతులున్నవి, ఉదాహరణ ప్రత్యుత్తరమిచ్చుటకు దేవుడు సమర్థుడనియు, ఆయన ప్రత్యుత్తరమిస్తాడనియు నమ్మవలెను (యాకోబు 1:5–7). మనము యేసు నామములో (అనగా, “ఆయన అధికారముతో” ప్రార్థిస్తున్నామనే అర్థముతో; యోహాను 14:13 చూడుము) ప్రార్థించవలెను, అనగా మనము దేవుని చిత్తముతో సామరశ్యముగల విషయం కొరకు ప్రార్థిస్తున్నామని అది అర్థమిస్తుంది (1 యోహాను 5:14). దేవుని వాగ్దానములన్నియును “ఔనన్నట్టుగానే” ఉన్నాయని పౌలు వివరిస్తున్నాడు (2 కొరింథీయులకు 1:18–20). మనము చేసే ప్రార్థనలు దేవుని చిత్తముతో సామరస్యంగలవై యుండవలెను; మనము ఆయన యొక్క వినయమనస్కులు మరియు విధేయతగల పిల్లలవలె ప్రార్థించినట్లయితే ఇదొక స్వత:స్సిద్ధమై పరిణామమవుతుంది. యేసు కేవలము సిలువ మీద నుంచి ఆయనకు విడుదల అనుగ్రహింపబడవలెనని ప్రార్థించలేదు; ఇంత కంటె ఎక్కువ ముఖ్యమైన విషయమేమనగా దేవుని చిత్తమే సిద్ధించవలెనని ఆయన ప్రార్థించాడు (మత్తయి 26:42). కాబట్టి, ఆయన ప్రార్థనకు “సరే” అనే సమాధానం వచ్చింది.

అతని శరీరంలో సాతాను దూతగా పనిచేయుచుండిన ఒక దుర్భలమును పౌలు కలిగియుండినప్పుడు, అది తొలగింపబడిన సమాధానం రాక మునుపు ఆయన ముమ్మారు ప్రార్థించాడు. ఆ సమాధానమేమనగా, “పౌలు, కేవలము నిన్ను స్వస్థపర్చుట కంటె దానిని మించిని నేను నీ కోసం దాచి ఉంచానయ్యా. ఈ బాధలోనే నీవు నిలిచియున్నట్లయితే, నీ ద్వారా నా సందేశము యొక్క శక్తి మరింత ప్రజ్వలముగా ప్రకాశిస్తుంది.” ఇట్టి ప్రత్యుత్తరమునుబట్టి ఆయన ఆనందించగలిగాడనే విషయాన్ని పౌలు ఒప్పుకున్నాడు. పౌలు

ప్రార్థనకు "సరే" అనే సమాధానం రాడానికి మరొక కారణమున్నది, అదేమనగా అతని కోసం దేవుడు చేసిన ఏర్పాట్లను అనుసరించడానికి ఆయన ఇష్టపడుచుండెను (2 కొరింథీయులకు 12:7-10).

మనము ఇటువంటి స్ఫూర్తితో ప్రార్థించినప్పుడు మన ప్రార్థనలకు జవాబు వస్తుంది. లేఖనముల బోధ కూడ ఇదే. సరైన రీతిలో చేయబడు ప్రార్థనలకు దేవుడు ఎల్లప్పుడు సమాధానమిస్తాడు. విశ్వాసముతో చేయబడు ప్రార్థనల గూర్చి ఈ విషయం మనకు మరి ఎక్కువ ధైర్యమునిస్తుంది. అత్యవసర పరిస్థితుల్లో మనకు అవసరమయ్యే సహాయం కోసం మనము ఎక్కడికి వెళ్లాలో, ఎలా వెళ్లాలో, యేసు శక్తిమంతమైన ఒక మాదిరిని చూపించాడు.

**యేసు నేర్చుకున్నాడు, మనము కూడ నేర్చుకొనవలెను (5:8, 9)**

దేవుని ఆజ్ఞలు సహేతుకమైనవిగా ఉన్నట్టు అగుపించకపోయినప్పటికిని వాటికి విశ్వాసముతో లోబడువాడు విధేయతను నేర్చుకుంటాడు. సమంజసమైనదని స్పష్టమగు దానిని మాత్రమే చేయడం నిజమైన విధేయత కాదు - కనీసం, అది విశ్వాసముతో కూడిన విధేయతయై యుండదు. దేవుడు మన నుంచి కోరే విషయాలు ఎల్లప్పుడును సహేతుకమైనవిగా అగుపించకపోవచ్చు. మనకు అత్యంత ప్రియమైన విగ్రహములను విడిచిపెట్టి, చిన్న పిల్లల వలె లోబడుటయే, విధేయత అవుతుంది. అప్పుడే మనము నిజమైన విధేయతను నేర్చుకున్నామని తెలుస్తుంది. ఇట్టి అవగాహన శ్రమల మూలాన ప్రాప్తించవచ్చు. ఎదురు ప్రశ్న వేయకుండా లోబడనంత వరకు మన విధేయత పరిపూర్ణమైనది కాదు. మనలో మంచి అనేది ఏమియు లేదని దేవుని యెదుట ఒప్పుకుంటూ, మనలను మనము సంపూర్తిగా దేవుని కృపాకనిరములకు అప్పగించుకొనవలెను. మనము సంపూర్తిగా లోబడినప్పుడు, మనము పరిపూర్ణులముగాను, సంపూర్ణులముగాను, పరిపక్వమైన పరిశుద్ధులముగాను చేయబడుదుము.

అవి మన సంక్షేమము కోసం దేవుడు వాటిని నియంత్రిస్తూ చేయుచున్న సమకూర్పులనే అవగాహనతో శ్రమలు అంగీకరింపబడినప్పుడు, అదొక గొప్ప మేలవుతుంది. ప్రజల దృష్టికి అన్యాయమైనదిగా అగుపించు శ్రమ బహుశా దేవునికి విరోధముగా పాపులైనవారు చేసే అతి గొప్ప వాదోపవాదములలో ఒకటై యుండవచ్చు. "దేవుడు నన్ను నిజముగా ప్రేమిస్తున్నట్లయితే, నాకు ఈ కష్టాన్ని ఎందుకు కలుగనిస్తాడు?" అని మనుష్యులు మనలను ప్రశ్నిస్తుంటారు. యేసు కచ్చితమైన ఒక సమాధానం ఇవ్వకపోయినప్పటికిని, ఆయన సిలువ మీద అనుభవించిన శ్రమ, ఇందుకు మానవులు కల్పించుకొనగలిగిన దాని కంటె ఎక్కువ సరైనదైయున్న సమాధానం ఇస్తుంది. ఆకాశ పక్షులు మరియు అడవి పూవుల కంటె ఎక్కువగా తండ్రి వారి గూర్చి చింతించుచున్నాడని యేసు తన శిష్యులకు బోధించాడు (మత్తయి 6:26-34), కాని రక్షకుడు సిలువ మీద మన పక్షాన తన ప్రాణమునర్పించాడని నమ్ముతూ, మనము సిలువ యెదుట మోకాళ్లూనినప్పుడు మాత్రమే మనము ఈ సత్యములను అంగీకరించగలుగుదుము. అది కంటికి గోచరమగు సహేతుకమైన కారణంలేని ఒక సర్వోచ్ఛమైన శ్రమయై యుండినది; కాని సంబంధిత హేతువును దేవుడు బయలుపరుచుట వలన దాని వెనుక ఒక గొప్ప ఉద్దేశం ఉండిందని

మనము నమ్ముచున్నాము (రోమీయులకు 3:23-26; 5:8, 9).

యేసు, దేవుని అద్వితీయుడును అసమానుడునైన కుమారుడు, "నా దేవా, నా దేవా, నన్నెందుకు చెయ్యి విడిచితివి?" అని కేక వేసాడు. ఈ ప్రవచన నెరవేర్పులో (కీర్తనలు 22:1) గల లోతైన భావములను మనము వెలికి తీయజాలము, కాని దేవుని సాన్నిహిత్యము ఆయనకు సమీపంగా లేకుండానే యేసు, ఒంటరిగా విడిచిపెట్టబడి దేవుని యందలి నమ్మకముతో శ్రమను సహించగల ఒక దశకు చేరుకున్నాడని మనము విశ్వాసముతో అంగీకరించవచ్చు. ఆయన ఆ దశకు చేరుకొనేంత వరకు కూడ తన తండ్రి చిత్తమునందు నమ్మకముంచాడు, అలాగైతే మనము కూడ అదే పని చేయవలెను. దేవుని పిల్లలముగా, ఆయనకు మన యెడల గల ప్రేమనుబట్టి, మనము శ్రమలు ఎదుర్కొనాల్సి అవసరత నుంచి మినహాయింపబడుమను అర్థమీయదు; వాస్తవానికి, అది ఇందుకు వ్యతిరేకమైన అర్థాన్నిస్తుంది. అది మన మనస్సులకు అహేతుకమైనదిగా అగుపించవచ్చు, అయితే మన దృష్టికి మూర్ఖముగా అగుపించేది దేవుని జ్ఞానమే అయియుండవచ్చు. క్రీస్తు విషయంలో, కిరీటము కంటె ముందు సిలువ ఎదురయ్యింది, గనుక మన విషయంలో కూడ అంతే. మనము క్రీస్తును అంగీకరించినప్పుడు మన హేతువాద సామర్థ్యమును మనము నిరసించము, కాని సంభవించే ప్రతి సంఘటనకు ఒక సమంజసమైన హేతువును కలిగియుండవలెనను కోరికను మనము జయించవలెను. దేవుని యందు నమ్మకముంచి ఆయనకు లోబడుట ద్వారా మాత్రమే, ఆయన మరియు ఆయన మరణములోనికి బాప్తిస్మము పొందిన సమయంలో అనుభవించిన క్రీస్తునందలి నూతన జీవమును మనము పొందగలము (రోమీయులకు 6:3, 4 చూడుము).

**నిత్య రక్షణ (5:9)**

"అది నిత్యమైనదైనట్లయితే, అది ఎన్నటికినీ కోల్పోబడజాలదు" అనేది "పరిశుద్ధుల అవిచ్ఛిన్నమై దైవ అనుగ్రహానుభూతి" లేదా "స్వధర్మభ్రష్టత అసాధ్యం" అనే కేల్వినిస్టుల సిద్ధాంతమునకు సంబంధించిన ప్రతిరక్షణ వాదమై యున్నది. క్రైస్తవుడు "కృపలో నుంచి పడిపోవుట" అసాధ్యమనేదే ఈ అభిప్రాయం. క్రీస్తు మనకు అనుగ్రహించిన రక్షణ నిత్యమైనది, కాని మనము ఆశ్చర్యకరమైన ఈ ఆశీర్వాదములో పాల్గొనలేకపోవచ్చు. విశ్వాసులు మాత్రమే "దేవుని శక్తి చేత విశ్వాసము ద్వారా కడవరి కాలమందు బయలుపరచబడు రక్షణ నిమిత్తం కాపాడబడుదురు" (1 పేతురు 1:5).

ఒకడు వాని విశ్వాసమును కోల్పోగలడా? "వారి విశ్వాస విషయమైన ఓడ బద్దలైపోయినవారి వలె చెడిన" కొందరి గూర్చి పౌలు పేర్కొన్నాడు (1 తిమోతి 1:19). రోమీయులకు 11:22 ఈ దృక్పథము గూర్చి అతి స్పష్టమైన ప్రకటన చేయుచున్నది: "కాబట్టి దేవుని అనుగ్రహమును కాఠిన్యమును అనగా పడిపోయిన వారి మీద కాఠిన్యమును, నీవు అనుగ్రహ ప్రాప్తుడవై నిలిచియున్న యెడల, నీ మీద ఉన్న దేవుని అనుగ్రహమును చూడుము; అట్లు నిలువని యెడల నీవు నరికివేయబడుదువు." గలతీయులకు 5:4లో అగుపించుచున్నంతటి స్పష్టమైన ప్రకటనను ఒకడు ఎలా కాదనగలడు? "మీలో ధర్మశాస్త్రము వలన నీతిమంతులని తీర్చబడువారెవరో వారు క్రీస్తులో నుంచి బొత్తిగా వేరుచేయబడి యున్నారు, కృపలో నుండి తొలగిపోయి యున్నారని" పౌలు అచ్చట చెప్పుచున్నాడు.

ఈ లేఖనములలో వర్ణింపబడినవారు ఎన్నడును నిజముగా ప్రభువునంగీకరించిలేదనే ఊహాగానం అది అంతే – అది ఒక ఊహాగానమై యున్నది.

**"మీరు బోధకులై ఉండవలసినవారు" (5:12)**

హెబ్రీ క్రైస్తవులు దేవుని వాక్యమును విన్నారు, దానిని అంగీకరించారు, మరియు దానికి లోబడినారు గనుక వారు దానిని ఇతరులకు బోధించాల్సిన బాధ్యత వారిపై ఉండినది. ప్రతి క్రైస్తవుడు తాను రక్షింపబడిన విధానమును గూర్చి వానికి తెలిసిన విషయాలను ఇతరులతో పంచుకొనాల్సిన నైతిక బాధ్యతగలవాడై యున్నాడు. "బోధకులు" అనే మాట ఉద్యోగరీత్యా ఉపదేశకులైయున్నవారిని సూచించుట లేదు. రక్షణ పొందిన ఎవరైనను సూవార్తకు లోబడుట గూర్చిన జ్ఞానమును ఇతరులతో పంచుకొనవలెను. ఆసక్తితో నిన్నడుగువారికి ప్రతి క్రైస్తవుడు కొన్ని లేఖన వచనములను కూడ తెలియజేయడం మంచిది. క్రైస్తవ సిద్ధాంతమునకు సంబంధించిన ప్రాథమిక సూత్రముల విషయంలో నిపుణుడు కాని వాడు, ఇతరులు ప్రభువును మరియు ఆయన వాక్యమును ప్రేమించగలుగునట్లు వారిని ప్రభవితం చేయజాలడు.

**అత్మసంబంధమైన పరిపక్వతను ఎలా అభివృద్ధిచేసుకొనవచ్చు (5:14)**

ఆత్మసంబంధమైన పరిపక్వత, సకల పాపములను మరియు బలహీనతలను జయించుచున్నట్లు పెల్లుబికిన గొప్ప అమితోత్సాహముతో కలుగదు. "నేను ప్రభువునంగీకరించాను, అప్పటి నుంచి కూడ ఇంత వరకు నేను ఎన్నడును మద్యమును సెవించలేదని" (సిగరేటు త్రాగలేదు లేదా చెడ్డ మాటలు పలుకలేదని) కొందరు చెప్పగా మనము వింటుంటాము. ఇది చాలా అద్భుతం! ఇటువంటి వ్యక్తి ప్రభువునంగీకరించినప్పుడు అలా చేయాలని నిర్ధరించుకొని తన అలవాట్లను మార్చుకొనడంలో చెప్పుకోదగినంతగా సఫలీకృతుడైనప్పటికిన, అట్టి శోధనల యెడల ఉండిన అతని ప్రేరేపకములు తత్క్షణమే మరియు పూర్తిగా తొలగిపోయాయనే సంభావ్యము అగుపించుటలేదు. మన లక్ష్యములను సాధించగలుగునట్లు మనము "నీతి వాక్య విషయములో" (వచనము 13) అనుభవం గడించుట సమయము మరియు ఆచరణ అవసరమై యున్నవి.

మన జీవితాల్లో కలుగు మార్పులు మనము నేర్చుకొనిన లేదా మనకు నేర్పింపబడిన విషయాల ద్వారా అనివార్యంగా సాధింపబడుతాయి. ఒకడు చేసిన ఏదైన ఒక పని తప్పు అనియు, గనుక ప్రభువునంగీకరించినప్పుడు వాడు దానిని విడిచిపెట్టవలసిందే అనియు వాడు నమ్మిప్పుడు, అవి పాపిష్ఠి పద్ధతులై యున్నవని వాడు పరిగణించు ప్రతి విషయాన్ని తొలగించుకోడానికి వాడు సకల విధాలా ప్రయాసపడును. మనము ఉపదేశముల ఉత్పాదకమై యున్నాము; ఏదైన ఒక నూతన జీవిత విధానమును మన స్వభావంలో భాగంగా చేసుకోడానికి సమయం మరియు అభివృద్ధి అవసరమవుతాయి. పరిశుద్ధులు తమ్మును తాము ఈ లోకంలో నుంచి వేరుచేసుకొని తమ పరిశుద్ధత విషయమై ప్రయాసపడవలసి యుంటుందనే విషయాన్ని మర్చిపోవద్దు. నీవొక పరిపక్వత చెందిన, "బలమైన ఆహారమును తినగల" క్రైస్తవుడవుగా బలముగా ఎదుగునట్లు దేవుడు నీకు సహాయం చేయాలని దేవుని ప్రార్థించు.

"అందులో నేను ఏ తప్పునైనను చూడలేకపోతున్నాను ..." అని చెప్పడం, అతనికి ఆత్మసంబంధమైన వివేచనలో గల కొరతను మాత్రమే బయటపెట్టుతుంది, కాని చర్చింపబడుచున్న విషయం సరైనదే లేదా అది తప్పు అనే విషయాన్ని అది చెలియజెప్పదు. "చురుకుగా పనిచేయని మెదడులోని భాగాల" వలన సరైన పని చేయాలనే నిర్ణయానికి రావడం కష్టంకావచ్చు. ఏది ఏమైనా, దేవుని నియమములు కోరుచున్న నీతిమంతమైన విషయాలు మరియు పాపుల యెడల చూపవలసిన కనికరమునకు అవసరమైన పరిధిని అతడు గ్రహించగలుగునట్టుగా, ఆత్మలో ఎదుగుచుండువాడు, సర్వశక్తిమంతునికి సంతోషము కలుగజేయు విధంగా తన జీవితమును కొనసాగిస్తుంటాడు. అబద్ధ బోధల్లో గల అపాయములేమిటో అనేక మంది క్రైస్తవులు నిర్ధరించుకొనలేకపోచున్నారనేది నేటి సంఘంలోని అత్యంత విచారకరమైన విషయమై యున్నది.

"క్రైస్తవులలో చాలా మంది 'తటస్థ క్రైస్తవులుగా' ఉంటున్నారనే" ఒకసారి ఒక బోధకుడన్నాడు. అనగా, "వారు ఐగుప్తు దేశమునకును కానాను దేశమునకును మధ్య ఉంటున్నారు – అపాయకరమైన స్థలములో నుంచి అవతలికి వచ్చారు, కాని విశ్రాంతినిచ్చునది మరియు గొప్ప స్వాస్థ్యముగల స్థలం లోపలికి యింకా ప్రవేశించలేదు."[39] సిగ్గుపడనక్కరలేనివారముగా మన విశ్వాసమును అభ్యసించుట వలన మనము ఈ "తటస్థ" పరిస్థితి నుంచి తప్పించుకొనగలము.

---

సూచనలు

[1]Josephus *Wars* 4.3.6, 10. [2]James Burton Coffman, *Commentary on Hebrews* (Austin, Tex.: Firm Foundation Publishing House, 1971), 97–98. [3]Raymond Brown, *The Message of Hebrews: Christ Above All*, The Bible Speaks Today (Downers Grove, Ill.: Inter-Varsity Press, 1982), 97. [4]Donald A. Hagner, *Encountering the Book of Hebrews: An Exposition*, Encountering Biblical Studies (Grand Rapids, Mich.: Baker Academic, 2002), 82. [5]Thomas Hewitt, *The Epistle to the Hebrews: An Introduction and Commentary*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1960), 95; Donald Guthrie, *Hebrews*, The Tyndale New Testament Commentaries (Grand Rapids, Mich.: Inter-Varsity Press, 1983), 125. [6]Craig R. Koester, *Hebrews: A New Translation with Introduction and Commentary*, The Anchor Bible, vol. 36 (New York: Doubleday, 2001), 287లో అనేక మూలాధారములు తెలియజెప్పబడి యున్నవి. [7]ఈ క్రింది ప్రార్థన ప్రధాన యాజకుడు తన కోసం మరియు తన కుటుంబము కోసం చేయు ఒక ప్రాచీన ప్రార్థనయై యున్నది: "ఓ దేవా, నేను దోషము చేసియున్నాను మరియు అతిక్రమించి యున్నాను మరియు నీ యెదుట పాపము చేసియున్నాను, నేనును నా కుటుంబమును మరియు అహరోను సంతతియు, పరిశుద్ధమైన నీ ప్రజలును పాపము చేసియున్నాము. ఓ దేవా, క్షమించుమని నేను ప్రార్థిస్తున్నాను, నేను మరియు నా కుటుంబము నీ యెదుట చేసిన దోషములను మరియు అతిక్రమములను మరియు పాపమును క్షమించుము" (*Midrash Yoma* 4:2; quoted in Gareth L. Reese, *A Critical and Exegetical Commentary on the Epistle to the Hebrews* [Moberly, Mo.: Scripture Exposition Books, 1992], 73, n. 15). ఈ ప్రార్థన దేవాలయపు తెర గుండా అతి పరిశుద్ధ స్థలములోనికి ప్రవేశింపక మునుపు చేయబడినది. [8]Hewitt, 96. [9]Koester, 286. [10]James T. Draper, Jr., *Hebrews, the Life That Pleases God* (Wheaton, Ill.: Tyndale House Publishers, 1976), 115.

[11]Josephus *Antiquities* 15.3.1; 2 Maccabees 4:7. [12]అపొస్తలుల కార్యములు 6:1–7 ప్రకారం, సంఘములో పరిచారము చేయడానికి ఎన్నుకొనబడినవారు, పరిశుద్ధాత్మ బయలుపరచిన అర్హతల ప్రకారం సంఘము చేత ఏర్పరచుకొనబడ్డారు. కాబట్టి, ఎంపిక పరోక్షంగా జరిగినప్పటికిని, ఏర్పరచుకొనబడిన ఆ ఏడుగురు వారి పనుల్లో పరిశుద్ధాత్మ చేత నియామకము చేయబడ్డారని చెప్పుకొనవచ్చు. ఈ ఏడుగురు "డీకనులు" అని పిలువబడకపోయినప్పటకిని, వారి పరిచార

పనులు ఒక క్రియా పదము చేత వర్ణింపబడినవి, ఈ క్రియా పదము "డీకను," "దాసుడు," లేదా "పరిచారకుడు" అని అర్థమిచ్చుచున్నది. [13]Philip Edgcumbe Hughes, *A Commentary on the Epistle to the Hebrews* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 181. [14]Ibid., 15. [15]F. F. Bruce, *The Epistle to the Hebrews*, The New International Commentary on the New Testament (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1964), 97. [16]"నిరంతరము" అనే మాట యేసు యొక్క యాజకత్వము విషయములో కూడ "కాలము నిలిచియుండునంత వరకు" అనే అర్థయ్యవచ్చు. ఈ కాలము, అహరోను యాజకత్వము మోషే సంబంధమైన యుగము నిలిచియుండినంత కాలము మరియు ధర్మశాస్త్రము అమలులో ఉండినంత కాలము నిలిచియుండిన రీతినే (నిర్గమకాండము 40:15; సంఖ్యాకాండము 25:13), క్రైస్తవ యుగమందంతటను నిలిచియుంటుంది, ఆయన తిరిగి వచ్చినప్పుడు అది ముగుస్తుంది. Reese, 76, n. 26. [17]Hewitt, 100–1. [18]యేసు గెత్సేమనే తోటలో చేసిన ప్రార్థన ఆయనను మరణము నుంచి తప్పించి కాపాడగలవానిచేత ఆలకింపబడిందనే ప్రకటనలున్నప్పటికిని, దానికి ప్రత్యుత్తరము రాలేదని అనేకమంది వ్యాఖ్యానకర్తలు చెప్పుచున్నారు. [19]James Thompson, *The Letter to the Hebrews*, The Living Word Commentary (Austin, Tex.: R. B. Sweet Co., 1971), 77. [20]Brown, 100.

[21]విడుదల కోసం, తన భయము తొలగింపబడవలెనని, గెత్సేమనే తోటలోనే సమయము రాక మునుపే మరణించకుండునట్లు తప్పించుమని, పునఃరుత్థానము ద్వారా ఆయనను మరనము నుంచి విడిపింపవలెనని కూడ, యేసు క్రీస్తు చేసిన ప్రార్థనలకు దేవుడు ప్రత్యుత్తరమిచ్చాడనుటకు Neil R. Lightfoot అనేక మార్గములను చూపిస్తున్నాడు. (Neil R. Lightfoot, *Jesus Christ Today: A Commentary on the Book of Hebrews* [Grand Rapids, Mich.: Baker Book House, 1976], 109, 114–15.) James T. Draper, Jr., "దేవుడు ఆయన ప్రార్థన విన్నాడు. దేవుడు ఆయన ప్రార్థనకు ప్రతిస్పందించాడు" అని ఉత్తమంగా పలికాడు. (Draper, 123.) [22]Ray C. Stedman, *Hebrews*, The IVP New Testament Commentary Series (Downers Grove, Ill.: InterVarsity Press, 1992), 65. [23]Brooke Foss Westcott, *The Epistle to the Hebrews: The Greek Text with Notes and Essays* (London: Macmillan & Co., 1889; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1973), 126. [24]Simon J. Kistemaker, *Exposition of the Epistle to the Hebrews*, New Testament Commentary (Grand Rapids, Mich.: Baker Book House, 1984), 137. [25]W. H. Griffith Thomas, *Hebrews: A Devotional Commentary* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1975), 64. [26]Reese, 78, n. 33. [27]Lightfoot, 110. [28]Brown, 101. [29]Guthrie, 131. [30]Thompson, 78.

[31]Koester, 290. [32]Thompson, 79. [33]Brown, 102. [34]Arthur W. Pink, *An Exposition of Hebrews* (Grand Rapids, Mich.: Baker Book House, 1954), 262. [35]"... నకు వచ్చినవి" ("have come to") అనే మాటలకు సంబంధించిన అద్యతన భూతకాలం, "గతములో చేపట్టిబడిన ఒక చర్య నిలిచియుండు ఫలితమును" సూచించుచున్నది. (Brown, 105.) [36]Lightfoot, 112. [37]Guthrie, 125–26. [38]J. Harry Cotton, "The Epistle to the Hebrews: Exposition," in *The Interpreter's Bible*, ed. George Arthur Buttrick (Nashville: Abingdon Press, 1955), 11:641. [39]Warren W. Wiersbe, *Be Confident: An Expository Study of the Epistle to the Hebrews* (Wheaton, Ill.: Victor Books, 1982), 61.